# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 9

మంగళవారం, జూన్ 27, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## తెలంగాణకు రూ.2,102 కోట్లు

**మూలధన పెట్టుబడి ప్రతిపాదనలను ఆమోదించిన కేంద్రం**

**న్యూఢిల్లీ:** మూలధన పెట్టుబడి నిమిత్తం రాష్ట్రాలకు ప్రత్యేకసాయం 2023-24లో భాగంగా తెలంగాణకు రూ.2,102 కోట్లు కేంద్ర ఆర్థికశాఖ ఆమోదించింది. తెలంగాణ సహా 16 రాష్ట్రాలకు రూ.56,415కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు మంత్రిత్వశాఖ పేర్కొంది. రాష్ట్రాల్లో ఆరోగ్యం, విద్య, నీటిపారుదల, విద్యుత్తు, రహదారులు, వంతె నలు, రైల్వే సహా పలు రంగాలకు సంబంధించిన మూలధన పెట్టుబడి ప్రాజెక్టులు ఆమో దం పొందిన వాటిలో ఉన్నట్లు వెల్లడించింది.

## ఆర్టీసీ 'అడ్వాన్స్' రిజర్వేషన్ చార్జీల సవరణ

**హైదరాబాద్, జూన్ 26 (వాయిస్ టుడే):** అడ్వాన్స్ రిజర్వేషన్ చార్జీలను ఆర్టీసీ స్వల్పంగా సవరించింది. ఎక్స్ ప్రెస్, డీలక్స్ బస్సులకు ముందస్తుగా సీట్లు రిజర్వ్ చేసుకుంటే రూ.20గా ఉన్న రిజర్వేషన్ చార్జీలను మార్చి నట్లు టీఎస్ఆర్టీసీ తెలిపింది. 350 కి.మీ. కంటే తక్కువ దూరంలో ఉన్న ప్రాంతాలకు రూ.20గా, అంతకంటే ఎక్కువ దూరం ఉన్న ప్రాంతాలకు రిజర్వ్ చేసుకుంటే రూ.30గా నిర్ణయించింది. సూపర్ లగ్జరీ, ఏసీ కేటగిరీ బస్సులకు ప్రస్తుతం రూ.50గా ఉన్న చార్జీని రూ.30కి తగ్గించింది.



## రాష్ట్రంలో మెజార్టీ స్థానాల్లో పోటీ

- ఎంఐఎం అధినేత అసదుద్దీన్
- ఏయే స్థానాల్లో పోటీచేసేదీ
- ఎన్నికల ముందు ప్రకటిస్తాం
- పట్నాలో ప్రతిపక్షాల సమావేశానికి మాకు ఆహ్వానం అందలేదు

2 లో



## ఢిల్లీకి బండి సంజయ్

- అధిష్టానం పిలుపు మేరకు హుటాహుటిన పయనం
- ఈటల, రాజగోపాల్ తిరిగొచ్చిన మరునాడే వెళ్లడంపై ఊహాగానాలు
- మోదీ, అమిత్‌షా పర్యటనల ఖరారు కోసమేనంటూ ఓ వర్గం ప్రచారం

2 లో

బండి సంజయ్ మళ్లీ ఢిల్లీ వెళ్లిన నేపథ్యంలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పార్టీలో సంస్థాగత మార్పులపై సంప్రదింపుల కోసమే సంజయ్‌ను ఢిల్లీకి పిలిపించి ఉంటారని పార్టీలోని కొందరు అంటుండగా, నెలాఖరులోగా రాష్ట్రంలో మోదీ రోడ్డుషో లేదా బహిరంగసభ తేదీ, సమయం ఖరారు కోసమే వెళ్లారని ఇంకో వర్గం నాయకులు చెబుతున్నారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

2 లో

- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రకటించారు. స్థలాలున్న పేదలు ఇళ్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు, వంద రోజుల పనికెళ్లే కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని హామీనిచ్చారు.



## ర్యాంకుల్లో రాష్ట్రం వెనుకబాటు బాధాకరం

2 లో

- మంచి విద్యార్థులు, అధ్యాపకులు ఉన్నా జాతీయ ర్యాంకుల్లో తెలంగాణ వెనుక బడటం బాధాకరమని గవర్నర్ తమిళిసై అన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ వంటి జాతీయ స్థాయి ర్యాంకుల్లో ఎందుకు వెనుకబడు తున్నామో గుర్తించి, లోపాన్ని అధిగమిం చాలని సూచించారు.

- పొత్తులపై అయోమయంలో కమ్యూనిస్టులు
- కేసీఆర్‌కు దూరమవుతున్నట్లు సంకేతాలు
- బీజేపీతో స్నేహం చేస్తున్నారన్న అనుమానం
- ఎన్నికల తరువాతైనా కలుస్తాయని డౌట్
- కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేసే అవకాశాలు




# కామ్రేడ్ల కింకర్తవ్యం?

*తెలంగాణ ఉద్యమం పుణ్యమా అని తీవ్రంగా బలహీనపడి.. ఇప్పుడిప్పుడే కొంత ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్న కమ్యూనిస్టులను బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తీరు అయోమయానికి గురి చేస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకొని కొన్ని సీట్లలోనైనా పోటీ చేయాలని కామ్రేడ్లు భావించగా.. గులాబీ బాస్ ఆలోచనలు మాత్రం మరోలా ఉంటున్నాయి. బీజేపీతో బీఆర్ఎస్‌కు రహస్య అవగాహన కుదిరిందని వారు అనుమానిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలు ముగిశాక అవసరమైతే కేంద్రంలో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతునిస్తుందని భావిస్తున్నారు. దీంతో కేసీఆర్‌ను నమ్మలేని పరిస్థితులు ఉన్నాయన్న నిర్ధారణకు వస్తున్నారు. ఇప్పుడు ఏం చేయాలన్న దానిపై తర్జన భర్జన పడుతున్నారు. – హైదరాబాద్, వాయిస్ టుడే*

వాస్తవానికి తెలంగాణలో బీజేపీని అడ్డుకునే ప్రయ-త్నాల్లో భాగంగా బీఆర్ఎస్ తో కలిసి నడవాలని తొలుత వామపక్షాలు భావించాయి. ఈ ఉద్దేశంతోనే మునుగోడు ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతిచ్చాయి. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించడంతో వామపక్షాల ప్రాధాన్యం గురించి అందరూ మళ్లీ చర్చించుకోవడం మొదలైంది. అక్కడే అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుకూ బీజం పడింది. బీఆర్ఎస్ తో పొత్తుతో తమకు బలం ఉన్న నియోజకవర్గాల్లో పోటీ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఎంపిక చేసుకున్న స్థానాలను తమకు కేటాయించాల్సిందిగా కేసీఆర్‌ను కోరాలని భావించారు. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండతోపాటు కరీంనగర్ జిల్లాలోనూ సీట్లు కోరాలని అనుకున్నారు. అయితే కొద్ది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలతో కామ్రేడ్లు ఆలోచనలో పడ్డారు. తాము బీఆర్ఎస్ తో కలిసి పోటీ చేసి, ఆ తరువాత కేసీఆర్ బీజేపీతో కలిస్తే తమ బీజేపీ వ్యతిరేక విధానం ఏమవుతుందోనన్న అంతర్మథనం మొదలైంది. ఈ విషయాన్ని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ బహిరంగంగానే మాట్లాడారు. అవసరమైతే తమకు ఇతర ఆప్షన్లు కూడా ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ను దృష్టిలో పెట్టుకునే నారాయణ ఈ వ్యాఖ్య చేసినట్లు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. తాజాగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కూడా దాదాపుగా నారాయణ అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ బలపడుతుండడం వల్లే..**

రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడుతోందన్న సంకేతాలు వస్తుండడం వల్లే లెఫ్ట్ నేతలు స్వరం పెంచినట్లు తెలుస్తోంది. కొద్ది నెలల క్రితం వరకు తెలంగాణలో తీవ్ర సంక్షోభంలో ఉన్న కాంగ్రెస్ కు కర్ణాటక ఎన్నికల్లో ఆ పార్టీ విజయంతో కొత్త ఊపిరి వచ్చినట్లయింది. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తుండడంతోపాటు

- మిగతా 2వ పేజీలో

## జూలై 4న రాష్ట్రపతి ముర్ము రాక

**అల్లూరి 125వ జయంతిలో పాల్గొననున్న రాష్ట్రపతి**



**హైదరాబాద్:** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జూలై 4న హైదరాబాద్ పర్యటనకు రానున్నారు. అదే రోజు సాయంత్రం అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు. రాష్ట్రపతి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సోమవారం సచివాలయంలో డీజీపీ అంజనీకుమార్‌తో సమీక్ష నిర్వహిం చారు. రాష్ట్రపతి పర్యటించే ప్రాంతాల్లోని రోడ్ల మరమ్మతులు, బారికేడింగ్ చేపట్టాల న్నారు. విస్తృత బందోబస్తు ఏర్పాటు చేయా లని పోలీస్ అధికారులను కోరారు. నిరం తర విద్యుత్ సరఫరా, వైద్య బృందాలను నియమించడం, పారిశుధ్య పర్యవేక్షణ చేప ట్టాలని సూచించారు. ప్రోటోకాల్‌ను అను సరించి ఏవిధమైన లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేయాలన్నారు.

## ఘర్ వాపసీ' మొదలైంది..ప్రోత్సహించాలి

**పొంగులేటి, జూపల్లి, ఇతర నేతలతో రాహుల్, ఖర్గే, ప్రియాంక వ్యాఖ్యలు**

- 'కేసీఆర్ హఠావో.. తెలంగాణ బచావో' నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలి
- బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటేనన్న విషయాన్ని ప్రచారం చేయాలి
- 'ఘర్ వాపసీ' మొదలైంది.. ప్రోత్సహించాలి
- పార్టీలో చేరే నేతలకు సముచిత స్థానం
- జూలై 2న ఖమ్మం సభలో పొంగులేటి, జూలై 14 లేక 16న మహబూబ్‌నగర్ సభలో జూపల్లి కాంగ్రెస్‌లో చేరిక
- మహబూబ్‌నగర్ సభకు ప్రియాంక, ఖమ్మం సభకు రాహుల్ హాజరు!




**న్యూఢిల్లీ, జూన్ 26 (వాయిస్ టుడే):** తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే సమయం వచ్చిందని.. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపేద్దామని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు, పార్టీలో చేరబోతున్న సీనియర్లకు ఏఐసీసీ పెద్దలు పిలుపునిచ్చారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల అనంతరం తెలంగాణ ఓటర్లలో కాంగ్రెస్ పట్ల విశ్వాసం పెరిగిందని.. దీనిని అనుకూ లంగా మల్చుకుని సమష్టి కృషితో కాంగ్రెస్‌ను గెలిపించుకుం దామని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పరస్పర అవగా హన ఉందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బీఆర్ఎస్ సర్కా రుపై ఉన్న వ్యతిరేకతను కాంగ్రెస్‌కు అనుకూలంగా మార్చుకునేలా వ్యూహాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యేలు గుర్నాథ్‌రెడ్డి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి, తూడి మేఘారెడ్డి సహా 35 మంది నేతలతో ఏఐసీసీ కార్యాలయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ భేటీ అయ్యారు. ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తోపాటు పార్టీ రాష్ట్ర వ్యవహారాల

- మిగతా 2వ పేజీలో



## ప్రత్యేక బస్సు.. 600 కార్లు

**భారీ కాన్వాయ్‌తో మహారాష్ట్రకు కేసీఆర్**

**షోలాపూర్‌లో మాజీ ఎంపీ ఇంట్లో తేనీటి విందుకు హాజరు**

**విఠలేశ్వరుని దర్శనం కోసం వచ్చినట్లు వెల్లడి**

**హైదరాబాద్, జూన్ 26 (వాయిస్ టుడే):** రెండురోజుల పర్యటన నిమిత్తం మహారాష్ట్ర బయలుదేరి వెళ్లిన భారత్ రాష్ట్ర సమితి అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సోమవారం సాయంత్రం షోలాపూర్‌కు చేరుకున్నారు. ఆయన వెంట పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. కేసీఆర్ సోమవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ ప్రగతిభవన్ నుంచి ప్రత్యేక బస్సులో మహారాష్ట్రకు బయలుదేరారు. కేసీఆర్ చేతికి రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ దట్టీ కట్టి వీడ్కోలు పలికారు. 600 కార్లతో కూడిన భారీ వాహన శ్రేణి ఆయన వాహనాన్ని అనుసరించింది. 65వ నంబరు జాతీయ రహదారి మీదుగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలను దాటి ముఖ్యమంత్రి మహారాష్ట్రలో అడుగు పెట్టారు. మొత్తం 320 కిలోమీటర్ల దూరం ప్రయాణించారు. కాగా మహారాష్ట్రకు వెళ్లే

- మిగతా 2వ పేజీలో

## సీఎం కేసీఆర్‌ను ఎందుకు జైల్లో వేస్తారు?

- బీజేపీ అధ్యక్షుడు నడ్డాపై మంత్రి కేటీఆర్ ఆగ్రహం
- ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు సహించబోరు
- సీఎం కేసీఆర్‌ను ఎందుకు జైల్లో వేస్తారు?
- రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినందుకా?
- ఉప్పల్ రింగ్‌రోడ్డు వద్ద స్కైవాక్ ప్రారంభించిన కేటీఆర్



**హైదరాబాద్, జూన్ 26 (వాయిస్ టుడే):** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు చెప్పారు. ఈ అభివృద్ధిని చూస్తూ ఓర్వలేకే ప్రతిపక్షాలు అడ్డగోలుగా మాట్లాడుతున్నాయని చెప్పారు. సీఎం కేసీఆర్‌ను జైల్లో పెడతామంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నడ్డా.. అడ్డమైన మాటలు మాట్లాడొద్దంటూ హెచ్చరించారు. అడ్డం పొడుగు లేని మాటలు మాట్లాడితే తెలంగాణ ప్రజలు సహించబోరని చెప్పారు. ఉప్పల్ రింగురోడ్డు వద్ద సుమారు రూ.25 కోట్లతో నిర్మించిన స్కైవాక్‌ను మంత్రి కేటీఆర్ సోమవారం ప్రారంభించారు. అంతకుముందు ఉప్పల్ మినీ శిల్పారామం వద్ద రూ.10 కోట్లతో నిర్మించిన మల్టీ పర్పస్ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన సభలో

- మిగతా 2వ పేజీలో

## ధరణిని రద్దు చేసి రైతులను గోస పెడతారా?

**ఇదీ కేసీఆర్ అడ్డా.. నోరు అదుపులో పెట్టుకో బిడ్డా**

**జేపీ నడ్డాపై మంత్రి వేముల ధ్వజం**



**హైదరాబాద్, జూన్ 26 (వాయిస్ టుడే):** ధరణిని రద్దు చేసి, వీఆర్వో వ్యవస్థతో మళ్లీ రైతులను గోస పెట్టాలని బీజేపీ చూస్తోందా? అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు. 'తెలంగాణకు వచ్చి నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడతావా? ఇదీ కేసీఆర్ అడ్డా.. నోరు అదుపులో పెట్టుకో బిడ్డా?'అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను వేముల హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రక టన విడుదల చేశారు. వచ్చిన ప్రతీసారి రాష్ట్ర అభి వృద్ధిపై విషం చిమ్మే మాటలేనని, రాష్ట్ర నేతలు రాసిన పాత స్క్రిప్ట్‌నే ఎన్నిసార్లు చదువుతారని నిలదీశారు. పేదలు, రైతుల సంక్షేమం కోసం పని చేస్తున్న కేసీఆర్‌ని జైల్లో పెట్టాలంటే.. మరి దేశ సంపదను తన కార్పొరేట్ మిత్రులకు దోచి పెడుతున్న ప్రధాని మోదీని ఎన్నిసార్లు జైల్లో పెట్టాలో చెప్పాలని వేముల ప్రశ్నించారు. డబుల్‌బెడ్రూం ఇళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 12వేల కోట్లు ఖర్చు చేస్తే, కేంద్రం ఇచ్చింది రూ. 1200 కోట్లేనని ఎద్దేవా చేశారు. ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 29 లక్షల మంది రైతులకు కేంద్రం ఇప్పటివరకు 9వేల కోట్లు ఖర్చు చేస్తే.. ప్రభుత్వం 70 లక్షల మంది రైతులకు ఈ సీజన్ వరకు 72వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. రైతుల పట్ల ఎవరి చిత్తశుద్ధి ఏంటో ఈ గణాంకాలు చూస్తే అర్థమవుతుందని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతోందని వేముల మండిపడ్డారు.

## ఫుడ్ ప్రాసెసింగ్‌కు రాష్ట్రం గమ్యస్థానం

**రూ. 3,650 కోట్లతో లులు గ్రూప్ కార్యకలాపాల ప్రారంభ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్**

**వ్యవసాయ, అనుబంధ రంగాల పురోగతితో ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులు**

**కేటీఆర్ సమక్షంలో పత్రాల మార్పిడి**

## తెలంగాణలో మెజార్టీ స్థానాల్లో పోటీ

**ఖలీల్‌వాడి (నిజామాబాద్):** తెలంగాణలో వచ్చే శాసన సభ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలలో పోటీకి సిద్ధమవుతున్నట్లు ఏఐ ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఏయే స్థానాల్లో పోటీ చేసేది ఎన్నికల ముందు ప్రకటిస్తామని చెప్పారు. సోమవారం ఆయన నిజామాబాద్‌లో విలేక రులతో మాట్లాడుతూ, ముందు పార్టీ శ్రేణు లతో మాట్లాడి ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. కాగా, రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేస్తామని, తర్వాత ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలనే విషయం ఆలోచి స్తామని తెలిపారు. బోధన్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే షకీల్‌కు ఎన్నికల ద్వారా తగిన బుద్ధి చెబుతామని స్పష్టంచేశారు. పట్నాలో జరిగిన ప్రతిపక్షాల సమావేశానికి ఎంఐఎం పార్టీకి ఆహ్వానం అందలేదన్నా రు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దేశంలో ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయన్నారు. అంతేగాకుండా దళి తులు, ముస్లింలపై దాడులు పెరిగాయ న్నారు. నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని కావ ద్దని కోరుకుంటున్నట్లు తెలిపారు. పట్నా సమావేశానికి తమను ఆహ్వానించకున్నా.. మోదీని గద్దె దించడానికి సహకారం అడి గితే తప్పకుండా మద్దతు ఇస్తామని చెప్పా రు. సీఎంగా కిరణ్‌కుమార్‌రెడ్డి ఉన్న సమ యంలో యూపీఏతో విభేదాలు వచ్చాయని, దానితో ఆ కూటమి నుంచి బయటకు వచ్చామని అసదుద్దీన్ వెల్లడించారు.

# ఘర్ వాపసీ' మొదలైంది..ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎంపీలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సీతక్క, పొడెం వీరయ్య, సీనియర్ నేతలు జానారెడ్డి, దామోదర రాజనర్సింహా, మహేశ్‌కుమార్‌గౌడ్, చిన్నారెడ్డి, వంశీచంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సుమారు అరగంట పాటు జరిగిన ఈ భేటీలో పొంగులేటి, జూపల్లిలను రాహుల్, ఖర్గేలకు రేవంత్‌రెడ్డి పరిచయం చేశారు. తర్వాత వారు మిగతా నేతలను పరిచయం చేశారు.

**కేసీఆర్ హఠావో.. తెలంగాణ బచావో..**

ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. తెలంగాణలో 'ఘర్ వాపసీ' మొదలైందని, పార్టీని వీడిన నేతలంతా తిరిగి చేరేలా చూడాలని రాష్ట్ర నేతలకు సూచించారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ, నియంత పాలనపై ప్రజలకు విసుగొచ్చిందని, ఈ సర్కారును సాగనంపాలని అంతా నిర్ణయంచుకున్నారని చెప్పారు. బీజేపీ, బీఆర్‌ఎస్ కలిసిపోయాయని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని, ఇది కాంగ్రెస్‌కు అనుకూలిస్తుందని వివరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ సమయం వచ్చిందని, దీన్ని అనుకూలంగా మల్చుకుని 'కేసీఆర్ హఠావో.. తెలంగాణ బచావో' నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రస్తుత అవకాశాన్ని చేజారనీయొద్దని స్పష్టం చేశారు. పార్టీలోకి వచ్చే నేతలకు సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు.

**సమన్వయంతో ముందుకు వెళ్లాలి**

ఢిల్లీ మద్యం కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయకపోవడం



వెనుక డీల్ ఉందని, బీజేపీ–బీఆర్‌ఎస్‌ల అవగాహనలో భాగంగానే అరెస్ట్ ఆగిపోయిందని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని రాష్ట్ర నేతలను ఆదేశించారు. పాత, కొత్త నేతల మధ్య సమన్వయం, సమష్టి బాధ్యతతో పార్టీని అధికారంలోకి తేవాలని సూచించారు.

**ఖమ్మం సభకు రాహుల్..**

ఏఐసీసీ పెద్దలతో భేటీలో జూపల్లి, పొంగులేటి కూడా మాట్లాడారు. తెలంగాణలో మార్పు మొదలైందని, బీఆర్‌ఎస్‌ను ఓడించడం కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని వివరించారు. ఈసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చి సోనియాగాంధీకి బహుమతిగా ఇస్తామన్నారు. జూలై 2న ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభకు రావాలంటూ రాహుల్‌గాంధీని వారు ఆహ్వానించగా.. ఆయన సుముఖత తెలిపారు. ఆ సభలోనే పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. భేటీ అనంతరం జూపల్లి, పొంగులేటి, వారి అనుచరులతో రాహుల్ గ్రూప్ ఫోటోలు దిగారు.

**పాలమూరు సభకు ప్రియాంక గాంధీ..**

రాహుల్, ఖర్గేలతో భేటీ అనంతరం జూపల్లి, పొంగులేటి తది తరులు సోనియాగాంధీ నివాసానికి వెళ్లి ప్రియాంకగాంధీతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. జూలై 14 లేక 16న మహబూబ్‌నగర్‌లో నిర్వహించే బహిరంగ సభకు రావాలని ప్రియాంక గాంధీని జూపల్లి ఆహ్వానించారు. దీనికి ప్రియాంక సమ్మతించారని అనంతరం జూపల్లి తెలిపారు. కష్టపడి పనిచేయాలని, దానికి అనుగుణంగా పదవులు అవే లభిస్తాయని ఆమె పేర్కొన్నట్టు సమాచారం.

### ఎన్నికల వ్యూహాలపై నేడు భేటీ

తెలంగాణ ఎన్నికల వ్యూహాలపై చర్చించేందుకు అధిష్టా నం పెద్దలు మంగళవారం మరోమారు రాష్ట్ర నేతలతో భేటీ కానున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు జరిగే ఈ భేటీలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పాటు, అగ్రనేత రాహుల్‌గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తదితరులు పాల్గొననున్నారు. రాష్ట్ర నేతల మధ్య ఉన్న భేదాభిప్రాయాలు, ఐక్యతా యత్నాలు, ఎన్నికల వ్యూహులు, సంస్థాగతంగా బలోపేతం తదితర అంశాలపై అందులో చర్చించనున్నారు. బీఆర్‌ఎస్ సర్కా రు అవినీతిని ప్రధాన అస్త్రంగా చేసుకుని పోరాడేలా వ్యూ హాన్ని ఖరారు చేయను న్నారని.. పార్టీ ప్రకటిస్తున్న హామీ లను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు, సభలపై చర్చించనున్నారని ఏఐసీసీ వర్గాలు తెలిపాయి.

## కామ్రేడ్ల కింకర్తవ్యం?

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకు కాంగ్రెస్ విషయంలో ఊగి సలాడిన వారు కూడా ఆ పార్టీలో చేరు తున్నారు. దీంతో బీఆర్‌ఎస్ కు ప్రత్యా మ్నాయం విషయంలో ఇప్పటిదాకా పోటీలో ఉన్నట్లు కనిపించిన బీజేపీ కూడా వెనకబడినట్లేనన్న ప్రచారం జరు గుతోంది. రోజు రోజుకూ కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోందన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజ ేపీతో రహస్య అవగాహనతో ఉన్న బీఆర్ ఎస్ కన్నా.. కాంగ్రెస్ తో కలిసి వెళ్లడం మంచిదన్న ఆలోచనను కమ్యూనిస్టులు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కామ్రేడ్ల వ్యాఖ్యల వెనుక మరో ఉద్దేశం ఉందం టున్నవారూ ఉన్నారు. కేసీఆర్ ను చెరో నాలుగు సీట్లు కోరాలని సీపీఐ, సీపీఎం భావిస్తున్నాయని, చివరికి కనీసం చెరో రెండు సీట్లయినా తీసుకోవాలని కోరు కుంటున్నాయని అంటున్నారు. కేసీఆర్ వద్ద తమ డిమాండ్‌ను నెరవేర్చుకోవ డం కోసం కాంగ్రెస బూచిని కామ్రేడ్లు చూపిస్తున్నారని చెబుతున్నారు. కేసీఆర్ ను కలిసి సీట్ల విషయాన్ని తేల్చుకునేం దుకు సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శు లు కూనంనేని సాంబశివరావు, తమ్మి నేని వీరభద్రం ఇప్పటికే సీఎం అపా యింట్ మెంట్ కూడా తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ అంశంపై త్వరలోన స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

## ర్యాంకుల్లో రాష్ట్రం వెనుకబాటు బాధాకరం

**హైదరాబాద్, జూన్ 26 (వాయిస్ టుడే):** రాష్ట్ర ప్రభుత్వంతో ఉన్న కొన్ని సమస్యల వల్లే తాను నేరుగా విద్యార్థుల తో సమావేశం కాలేకపోతున్నానని గవ ర్నర్ తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. యూనివర్సిటీల్లో ఉమ్మడి నియామకాల బిల్లు విషయంలో తనకు ఉన్న సందే హాలపై ప్రభుత్వం నుంచి ఆలస్యంగా సమాధానం వచ్చిందని, అందుకే బిల్లు ను రాష్ట్రపతికి పంపించాల్సి వచ్చిందని చెప్పారు. విద్యార్థులు తన పరిస్థితిని అర్థం చేసుకుంటారని భావిస్తున్నాన న్నారు. రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్ చాన్సలర్లతో రాజ్‌భవన్‌లో గవర్నర్ సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో సానుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షల్లో విద్యార్థులు ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేకపోవడం ఆందోళనకరమని అన్నారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చేలా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని వీసీలకు సూచించారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**చివ్వెంల (సూర్యాపేట), జూన్ 26 (వాయిస్ టుడే):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. అలాగే స్థలాలున్న పేదలు ఇళ్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు, వందరోజుల పనికి వెళ్లే కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. తొలి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. అదేవిధంగా వృద్ధాప్య పింఛన్ భార్యాభర్తలిద్దరికీ ఇస్తామన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని భరోసా ఇచ్చారు. భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సోమవారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం బీబీగూడెం, కొండల రాయినిగూడెం, మున్యానాయక్‌తండా, కర్వీ నాగారం గ్రామాల గుండా సాగింది. బీబీగూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కొండల రాయినిగూడెంలో భట్టి.. శాతధిక వృద్ధురాలు మరియమ్మతో మాట్లాడి, నాటి నిజాం రజాకార్ల దౌర్జన్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం భట్టి మాట్లాడుతూ.. కేసీఆర్ మరోసారి ఆదివాసీలు, అడవి బిడ్డలను మోసం చేసేందుకు పోడు భూములకు పట్టాలిస్తామంటున్నారని, ఇలాంటి మాటలను కేసీఆర్ అనేకమార్లు చెప్పారని అన్నారు. గతంలో అడవి బిడ్డల కోసం యూపీఏ ప్రభుత్వం పోడు భూముల చట్టాన్ని తీసుకువచ్చిందని, అయితే ఆ చట్టాలను, అడవి బిడ్డల హక్కులను బీఆర్‌ఎస్ ప్రభుత్వం కాలరాస్తోందని భట్టి ధ్వజమెత్తారు. నాలుగు నెలల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు ఆదివాసీలకు హక్కులు దక్కేలా చేయటంతో పాటు, అటవీ భూముల చట్టాలను అమలు చేస్తామని తెలిపారు. అటవీ హక్కుల కోసం ఇప్పుడు ఆదిలాబాద్ నుంచి నల్లమల వరకు ప్రతి గిరిజన బిడ్డ గర్జిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పోడు భూముల సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. కాగా, భట్టి విక్రమార్క తన పాదయాత్ర మార్గమధ్యలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞంలో భాగంగా నిర్మించిన ఎస్సారె–స్పీ కాలువను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, చివ్వెంలం మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక బస్సు.. 600 కార్లు

(మొదటి పేజీ తరువాయి)

మార్గమంతా కేసీఆర్‌కు స్వాగతం పలుకుతూ భారీ సంఖ్యలో ఫ్లెక్సీలు, స్వాగత తోరణాలు వెలిశాయి. ప్రజలు, పార్టీ శ్రేణులు పూలు, గులాబీ కాగితాలు వెదజల్లుతూ పార్టీ జెండాలతో స్వాగతం పలికారు. కేసీఆర్ వెంట సుమారు 6 కిలోమీటర్ల పొడవున వాహన శ్రేణి బారులు తీరింది.

**మర్గాలో మధ్యాహ్న భోజనం:** కేసీఆర్ వాహన శ్రేణి తెలంగాణలోని పటాన్‌చెరు, సంగారెడ్డి, జహీరాబాద్ మీదుగా ప్రయాణించి కర్ణాటకలో అడుగు పెట్టింది. ముర్కుంద, మన్నెకెల్లి, తలమడిగి, హుమ్నాబాద్, బసవకల్యాణ్ మీదుగా మధ్యాహ్నం రెండు గంటలకు మహారాష్ట్రలోని దారాశివ్ (ఉస్మానాబాద్) జిల్లా ఒమర్గాకు కేసీఆర్ చేరుకున్నారు. స్థానిక మహిళలు సాంప్రదాయ పద్ధతిలో హారతి ఇచ్చి స్వాగతం పలికారు. తన వెంట వచ్చిన నేతలతో కలిసి ఒమర్గాలో సీఎం మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం షోలాపూర్ చేరుకున్న కేసీఆర్‌కు స్థానిక తెలుగు ప్రజలతో పాటు బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలకగా, మహిళలు హారతులు ఇచ్చారు. భారీగా డప్పు చప్పుళ్లు, స్థానిక కళారూపాల ప్రదర్శన నడుమ తాను బస చేసే బాలాజీ సరోవర్ హోటల్‌కు కేసీఆర్ చేరుకున్నారు.

**మాజీ ఎంపీ సాదుల్ ధర్మన్న ఇంటికి కేసీఆర్:** షోలాపూర్ మాజీ ఎంపీ, బీఆర్‌ఎస్ నేత ధర్మన్న ముండయ్య సాదుల్ ఆహ్వానం మేరకు పార్టీ ముఖ్య నేతలతో కలిసి షోలాపూర్ భావనారుషి పేట్‌లోని ఆయన నివాసానికి కేసీఆర్ తేనీటి విందుకు వెళ్లారు. తిరిగి హోట ల్‌కు వెళ్తున్న సమయంలో మీడియా ప్రశ్నించడంతో.. తెలంగాణ ఉద్యమ సమయంలో, తెలంగాణ సాధించిన తర్వాత పండరీపూర్



విఠలేశ్వరుని మంత్రివర్గ సహచరులు, ప్రజా ప్రతినిధులతో కలిసి దర్శించుకుంటానని మొక్కుకున్నానని చెప్పారు. ఇప్పుడు దైవ దర్శనం కోసమే వచ్చానని, రాజకీయాలు మాట్లాడనని అన్నారు.

**నేడు పండరీపూర్, తుల్జాపూర్‌లో ప్రత్యేక పూజలు**

కేసీఆర్ మంగళవారం ఉదయం పండరీపూర్‌లోని శ్రీ విఠల్ రుక్మిణి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి సమీపంలోని సర్కోలి పట్టణంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగే సభకు హాజరవుతారు. సర్కోలి సభ వేదికగా స్థానిక ఎన్‌సీపీ నేత భగీరథ్ భల్కే బీఆర్‌ఎస్‌లో చేరుతారు. అక్కడ నుంచి మధ్యాహ్నం తుల్జాపూర్‌కు చేరుకుని భవానీ మాత ఆలయంలో పూజలు నిర్వహిస్తారు. అనంతరం సమీపంలోని ఉస్మానాబాద్ (దారాశివ్) విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు.

## ఢిల్లీకి బండి సంజయ్

**హైదరాబాద్, జూన్ 26 (వాయిస్ టుడే):** బండి సంజయ్ హుటాహుటిన ఢిల్లీకి పయనం కావడం ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధిష్టానం పిలుపు మేరకే రాష్ట్రంలో కార్యక్రమాలను రద్దు చేసుకుని.. సంజయ్ సోమవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నట్టు సమాచారం. నాలుగైదు రోజుల కిందే సంజయ్ ఢిల్లీ వెళ్లి పార్టీ ము ఖ్య నేతలను కలసి రావడం, తర్వాత అసంతృప్త నేతలు ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఢిల్లీలో అధిష్టానం పెద్దలతో భేటీ అయి తిరిగి రావడం, ఆ మరునాడే సంజయ్ మళ్లీ ఢిల్లీ వెళ్లడం నేపథ్యంలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

**చక్కదిద్దే పనిలో భాగంగానే..:** రాష్ట్ర బీజేపీలో ఏర్పడిన గందరగోళ పరిస్థితులను చక్కదిద్దే పనిలో భాగంగా ఈటల, రాజగోపాల్‌రెడ్డిలతోపాటు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డితో జాతీయ నేతలు అమిత్ షా, జేపీ నడ్డా సమాలోచనలు జరిపారు. ఆదివారం నడ్డా రాష్ట్ర పర్యటనకు వచ్చిన సమయంలోనూ పార్టీలో పరిస్థితులపై పలువురు నేతలు తమ అసంతృప్తిని ఆయనకు వివరించినట్టు సమాచారం. ఈ క్రమంలో పార్టీలో సంస్థాగత మార్పులపై సంప్రదింపుల కోసమే సంజయ్‌ను ఢిల్లీకి పిలిపించి ఉంటారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్య నేతల మధ్య సమన్వయ లోపం, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులకు తగిన ప్రాధాన్యత లభించకపోవడం వంటి అంశాలపై ఈటల, రాజ్‌గోపాల్‌రెడ్డి, మరికొందరు నేతలు వెలిబుచ్చిన అభిప్రాయాలపై సంజయ్‌తో మాట్లాడే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. నాలుగైదు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో రాష్ట్ర పార్టీలో అసంతృప్తిని చల్చార్చి, ముఖ్య నేతలను ఏకతాటిపైకి తేవడం లక్ష్యంగా అధినాయకత్వం చేస్తున్న కసరత్తులో భాగంగానే ప్రస్తుత పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని అంటున్నాయి. విదేశీ పర్యటన ముగించుకుని ప్రధాని తిరిగి రావడంతో ఈ నెలాఖరులోగా రాష్ట్రంలో ఆయన రోడ్డుషో లేదా సభ తేదీ, సమయం ఖరారు కోసం సంజయ్ ఢిల్లీ వెళ్లారని ఒక వర్గం నాయకులు చెప్తున్నారు. ఖమ్మంలో లేదా మరోచోట అమిత్ షా సభ కోసం టైమ్ తీసుకోనున్నట్టు వివరిస్తున్నారు. సంజయ్ గతంలోనే పలువురు కేంద్రమంత్రుల అపాయింట్‌మెంట్లు కోరారని.. అవి ఖరారు కావడంతోనే హస్తినకు వెళ్లారని ఆయన సన్నిహితులు చెప్తున్నారు. త్వరలో 'ఆటా'సభల్లో పాల్గొనేందుకు అమెరికా వెళ్లాల్సి ఉన్నందున వీసా నిమిత్తం ఢిల్లీ వెళ్లారని అంటున్నారు.

## మాజీ సైనికుల కోసం 'జై జవాన్ కిసాన్'

**హైదరాబాద్/ఏజీవర్సిటీ, జూన్ 26 (వాయిస్ టుడే)::** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్) తెలంగాణలోని మాజీ సైనిక ఉద్యోగుల కోసం 'జై జవాన్ కిసాన్' కార్యక్రమాన్ని చేపట్టింది. రక్షణ సేవల నుంచి చిన్న వయస్సులో పదవీ విరమణ పొందే సిబ్బందికి పునరావాసం కల్పించేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. రిటైర్డ్ సిబ్బందికి వేతనంతో కూడిన స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడానికి నాబార్డు సహకారంతో మేనేజ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మాజీ సైనికులకు వ్యవసాయ సంబంధిత నైపుణ్యాన్ని అందించేందుకు 15 రోజుల రెసిడెన్షియల్ శిక్షణ ప్రారంభించనుంది.

# సీఎం కేసీఆర్‌ను ఎందుకు జైల్లో వేస్తారు?

(మొదటి పేజీ తరువాయి)



మంత్రి మాట్లాడారు.


**మీరంతా సొంత అస్తిత్వం లేని గులాములు:** 'కేసీఆర్‌ను ఎందుకు జైల్లో వేస్తారు? కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలతో లక్షలాది మంది ఆడబిడ్డల పెళ్లిళ్లు చేసినందుకా? సర్కార్ దవాఖానాల్లో వైద్య సేవలను మెరుగుపర్చినందుకా? ఆసుపత్రుల్లో ప్రసవించే తల్లులకు కేసీఆర్ కిట్‌లను అందజేసిందుకా? డబుల్ బెడ్‌రూమ్ వంటి పథకాలను ప్రవేశపెట్టినందుకా?' అని కేటీఆర్ ప్రశ్నించారు. 'హైదరాబాద్‌లో మా ప్రభుత్వం 35 ఫ్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించింది. ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు సదుపాయాలను అభివృద్ధి చేసింది. కేంద్రం నారపల్లి నుంచి ఉప్పల్ వరకు చేపట్టిన ఫ్లైఓవర్ ఆరేళ్లు అయినా పూర్తి కాలేదు. అంబర్‌పేట్ ఫ్లైఓవర్ అలాగే ఉండిపోయింది. ఇదీ కేసీఆర్ పనితీరుకు, మోదీ పనితీరుకు మధ్య వ్యత్యాసం. కాంగ్రెస్, బీజేపీ నాయకులంతా సొంత అస్తిత్వం లేని ఢిల్లీ గులాములు. కానీ కేసీఆర్ స్వీయ రాజకీయ అస్తిత్వంతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోని దరిద్రాన్ని, పేదరికాన్ని కేవలం తొమ్మిదేళ్లలో పోగొట్టారు. తెలంగాణలో ప్రతి ఇంటికీ ఒక అన్నగా, ఇంటి పెద్దగా అండగా ఉండి వాళ్ల కష్టాలను తీరుస్తున్నారు. ఆయన నాయకత్వంలోనే ప్రగతి రథ చక్రాలు పరుగులు తీస్తాయి..' అని మంత్రి చెప్పారు.

**అమర వీరులను చంపింది సోనియా గాంధీయే..:** 'అమర వీరులను చంపింది సోనియా గాంధీయే. తెలంగాణ రాష్ట్రం ఇవ్వడంలో జాప్యం వల్లనే వాళ్లు చనిపోయారు. అయితే రేవంత్‌రెడ్డి అమరుల గురించి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నాడు. కేసీఆర్‌ను తిడుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడు. పులి శాకాహారిగా మారినట్లు ఆయన అవినీతి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. రూ.50 లక్షల నోట్ల కట్టలతో అడ్డంగా దొరికిన దొంగోడు, జైల్లో చిప్పకూడు తిన్నోడు అవినీతి గురించి మాట్లాడుతున్నాడు..' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

**పాదచారుల భద్రతకు భరోసా**

'నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ఉప్పల్ రింగ్‌రోడ్డు వద్ద గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగేవి. ఇప్పుడు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన స్కైవాక్ వల్ల రింగురోడ్డుకు 5 మార్గాల్లో పాదచారులు నిర్భయంగా రాకపోకలు సాగించవచ్చు. ఉప్పల్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.వందల కోట్లు ఖర్చు చేసింది. రూ.453 కోట్లతో మంచినీళ్ల ట్యాంకులు, పైపులైన్‌లు కొత్తగా ఏర్పాటు చేశాం. త్వరలో ఎయిర్‌పోర్టు మెట్రో కూడా అందుబాటులోకి వస్తుంది. ఉప్పల్–ఘటకేసర్ మార్గంలో నాణ్యమైన రోడ్లు వేస్తాం..' అని మంత్రి తెలిపారు. స్కైవాక్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన దానిపై కొద్దిసేపు నడిచారు. హెచ్‌ఎండీఏ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను, స్కైవాక్ మోడల్‌ను తిలకించారు. హెచ్‌ఎండీఏ కమిషనర్ అర్వింద్ కుమార్, చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డి ప్రాజెక్టు ప్రత్యేకతలను మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్‌కు రాష్ట్రం గమ్యస్థానం



**హైదరాబాద్, జూన్ 26 (వాయిస్ టుడే):** వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాల్లో రాష్ట్రం విప్లవాత్మక పురోగతి సాధించడం ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె. తారక రామారావు అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో సాధించిన ఐదు విప్లవాలతో అనేక దిగ్గజ సంస్థలు పెట్టుబడులతో ముందుకు వస్తుండటంతో రైతులు, ప్రభుత్వ ఆదాయం పెరగడంతోపాటు రైతుల జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎగుమతులు, రిటైల్ రంగంలో అంతర్జాతీయంగా పేరొందిన లులు గ్రూప్ తెలంగాణలో రూ. 3,650 కోట్ల పెట్టుబడితో కార్యకలాపాలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన పత్రాలను సోమవారం మంత్రి కేటీఆర్ సమక్షంలో లులు గ్రూప్ ఇంటర్నేషనల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ యూసుఫాలీ ఎంఏ స్వీకరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటైన తొమ్మిదేళ్లలోనే రాష్ట్ర ప్రభుత్వ తలసరి ఆదాయం రెట్టింపైందని, జీఎస్‌డీపీలోనూ భారీగా వృద్ధిరేటు నమోదైందన్నారు. నాలుగేళ్ల రికార్డు సమయంలో కాళేశ్వరాన్ని ఎత్తిపోతలను పూర్తి చేయడం ద్వారా రాష్ట్రంలో సాగు విస్తీర్ణం 90 లక్షల ఎకరాలకు చేరిందన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి వరి దిగుబడి 68 లక్షల మెట్రిక్ టన్నులు కాగా ప్రస్తుతం 3.5 కోట్ల టన్నులకు చేరిందని చెప్పారు. తెలంగాణ బియ్యం కోసం కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా డిమాండ్ ఉందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ, మత్స్య, మాంసం, పాడి, పామాయిల్ విప్లవాలు సాధించడంతో రైతులకు ఆదాయం పెరిగిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. రోజుకు ఐదు లక్షల లీటర్ల పాలను ప్రాసెస్ చేసే మెగా డెయిరీని రూ. 300 కోట్లతో ఈ ఏడాది ఆగస్టులో ఏర్పాటు చేస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించేందుకు 10 వేల ఎకరాల్లో ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ రంగంలో పెట్టుబడులతో ముందుకొస్తే స్థలం కేటాయించేందుకు సిద్ధమని యూసుఫాలీకి హామీ ఇచ్చారు.

**లులు పెట్టుబడులు రూ. 3,650 కోట్లు:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కేంద్రంగా పనిచేస్తున్న తాము తెలంగాణలో రూ. 3,650 కోట్లతో కార్యకలాపాలు ప్రారంభిస్తున్నట్లు లులు గ్రూప్ ఇంటర్నేషనల్ సీఎండీ యూసుఫాలీ ఎంఏ ప్రకటించారు.

# రూ. 35 కోట్ల వ్యయంతో నిర్మించిన స్కై వే, కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్



ఉప్పల్, జూన్ 26 (వాయిస్‌టుడే) :- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా హైదరాబాద్ నగరంలో స్కై వాక్ ల నిర్మాణం చేపడుతున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం ఉప్పల్ చౌరస్తా స్కై వాక్,నాగోల్ శిల్పారామంలో కన్వెన్షన్ హాల్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ... ఉప్పల్ చౌరస్తాలో నాగోల్, వరంగల్, హబ్సీగూడ వైపు నుండి వచ్చే వాహనాల రద్దీ వల్ల పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళని,ఈ చౌరస్తాలో స్కై వాక్ నిర్మాణం వల్ల పాదచారులు సురక్షితంగా రోడ్డు దాటేందుకు వీలుగా ఉందని ఆయన తెలిపారు. ఈ స్కై వాక్ ను మొత్తం 660 మీటర్ల నిర్మాణంలో వృద్దులు, వికలాంగులకు ప్రత్యేకంగా లిఫ్ట్ సౌకర్యం, ఎక్సలేటర్‌తో ఆరు ఎంట్రీలు, ఆరు ఎగ్జిట్‌లతో హెచ్ఎండిఏ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తొమ్మిది సంవత్సరాలలో సంపూర్ణ అభివృద్ధి సాధించిందన్నారు. గత ఉమ్మడి పాలనలో వృద్ధాప్య పింఛన్ రూ. 200 ఉండగా వాటిని తెలంగాణ ప్రభుత్వం రూ. 2016 చేసిందని, వికలాంగులకు రూ. 500 ఉండగా తెలంగాణ ప్రభుత్వం రూ. 4,000 లకు పెంచిందని, రేషన్ బియ్యం 25 కేజీల నుండి ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున అందరికీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో రూ. 453 కోట్లతో త్రాగునీటికి ట్యాంక్ లను, పైప్ లైన్‌లను వేశామని, మిగతా 5 శాతం త్వరలో పూర్తి చేయనున్నామని తెలిపారు. 70 కిలోమీటర్ల మేర ఉన్న మెట్రో రైలు మార్గాన్ని శంషాబాద్ వరకు మరో 31 కిలోమీటర్ల మార్గాన్ని రెండున్నర ఏళ్లలో పూర్తి చేస్తామని, ఇప్పటి వరకు 12 లక్షల కుటుంబాలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి అందజేశామని, కేసీఆర్ కిట్ లను 13 లక్షల మందికి అందజేయడం జరిగిందని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 2084 మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించామని, రూ. 88 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ ను రామంతపూర్ పెద్ద చెరువు నుండి హబ్సిగూడ వరకు నిర్మించామని,రూ. 270 కోట్లతో రోడ్లను నిర్మించామని తెలిపారు. నారా పల్లి నుండి ఉప్పల్ వరకు నిర్మించే ఫ్లైఓవర్ కోసం జిహెచ్ఎంసి, రాష్ట్ర ప్రభుత్వం రూ. 350 కోట్ల తో భూసేకరణ పనులు చేపట్టిందని తెలిపారు. ఉప్పల్ నుండి నాగోల్, బైరామల్ గూడ, కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ ప్రాంతాలకు వెళ్లేందుకు ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లను నిర్మించామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ఇప్పటి వరకు 35 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లు, ఆర్.ఓ.బి, ఆర్.యు.బి లు, లింక్ రోడ్లు నిర్మించామని తెలిపారు. ఉప్పల్ - అంబర్ పేట ఫ్లైఓవర్ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయని, దీని పై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ఫ్లైఓవర్ ల కింద జిహెచ్ఎంసి నాణ్యమైన రోడ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. పేదవారికి జి.వో నెం.58 కింద 9,883 మందికి మూడు దశలలో ఇళ్ల పట్టాలను అందజేశామని తెలిపారు. జీ.ఓ 59 కింద 1461 ఇళ్ల పట్టాలను అందజేశామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం లో ఉప్పల్, నాచారం, కుషాయిగూడ, చర్లపల్లి, మల్లాపూర్ లలో పారిశ్రామిక ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ ను అందజేస్తామని తెలిపారు. ఉప్పల్, రామంతపూర్ లో పేదవారి కోసం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ను నిర్మించామని, మిగతా 10 డివిజన్లలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మల్లాపూర్, ఫతుల్లగూడ, ఫిర్జాదీగూడలో వైకుంఠదామాలు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గ్రీనరి ని 7.7 శాతం పెంచడం ద్వారా హైదరాబాద్ నగరానికి గ్రీన్ వరల్డ్ సిటీ గా గుర్తించడం జరిగిందని తెలిపారు. దుబ్బాయి నుండి రూ. 3,500 కోట్ల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఫ్రెంచ్ కంపెనీ ఉప్పల్, ఘట్కేసర్‌లో తమ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నాయని తెలిపారు.

ఉప్పల్ శాసన సభ్యులు భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ... ఉప్పల్ చౌరస్తాలో రూ. 25 కోట్లతో స్కై వాక్, రూ. 10 కోట్లతో నాగోల్ శిల్పారామంలో కన్వెన్షన్ హాల్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. రామంతపూర్ పెద్ద చెరువు నుండి మూసి వరకు నాలా నిర్మాణం వల్ల 50 కాలనీలు వరద ముంపు నుండి ఉపశమనం పొందాయని తెలిపారు. రూ. 4 కోట్ల వ్యయంతో మల్లాపూర్ గ్రేవ్ యార్డ్ ను నిర్మించి, మల్లాపూర్ చౌరస్తా ను ఎలిఫెంట్ చౌరస్తా గా సుందరీకరించడం జరిగిందని తెలిపారు. రూ. 18 కోట్ల వ్యయంతో చర్లపల్లి నుండి చెంగిచెర్ల వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి దేశం మొత్తం కేసీఆర్ లాంటి నాయకుడిని కోరుకుంటుందని తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నవీన్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి,పిర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,దమ్మాయిగూడ ఛైర్మన్ వసుపతి ప్రణీత గౌడ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, బండారి లక్ష్మి, శ్రీనివాస్, మేకల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు కంటి వెలుగులో పాల్గొని ప్రభుత్వం ఇచ్చే ఉచిత అద్దాలను పొందండి

### బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి



మేడిపల్లి,జూన్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని తమ కంటి వైద్య పరీక్షలు చేయించుకోని, ప్రభుత్వం ఇచ్చే ఉచిత కంటి అద్దాలను, మందులను తీసుకొని ఆరోగ్యవంతులుగా ఎదగాలని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల మసీదు యందు జరుగుతున్న కంటి వెలుగు ప్రోగ్రాం లో మేయర్ సామల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. కంటి వెలుగు శిబిరంలో కార్పొరేటర్ లత రామచంద్ర రెడ్డి, కో అప్షన్ సభ్యులు నజియా బేగం అబ్దుల్ అలీంలు పాల్గొన్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ ఒక్కరోజు ప్రత్యేక అనుమతితో ఏర్పాటు చేసిన శిబిరం ఎవరైనా మిగిలి ఉంటే పరీక్షలు చేయించుకోగలరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, జక్కల పద్మ రాములు,ముస్లిం మత పెద్దలు,వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉప్పల్ స్కైవాక్ ప్రారంభోత్సవంలో మేయర్ జక్కా వెంకటరెడ్డి

పిర్జాదిగూడ, జూన్ 26 (వాయిస్ టుడే): ఉప్పల్ రింగ్ రోడ్ లో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్కైవాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకటరెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, మరియు పిర్జాదిగూడ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మహానగరాన్ని గోల్డెన్ సిటీగా చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ దేనాని అన్నారు.



## కూకట్‌పల్లిలో మహిళా అదృశ్యం

కూకట్ పల్లి జూన్ 26 (వాయిస్ టుడే) కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా అదృశ్యం. ప్లాట్ నెంబర్ 2-1-23/169 ఇందిరా నగర్, శంషిగుడా లో నివాసం ఉండే మహిళ టీ. పెంటమ్మ వయసు 45 సంవత్సరాలు , ఎత్తు 5 అడుగులు, తెలుపు రంగు ఉంటుందని శనివారం నుండి కనబడట లేదని మానసిక పరిస్థితి సరిగ్గా లేదని భర్త టీ.గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంప్రదించవలసిన నెంబర్ :8978820201.

## కూకట్‌పల్లికి చెందిన ఉండ్రాళ్ల ప్రశాంత్‌కు అరుదైన గౌరవం

### భారత జాగృతి యూకే యువజన విభాగానికి ఇంచార్జిగా నియమించిన జాగృతి అధ్యక్షురాలు



కూకట్ పల్లి:జూన్ 26(వాయిస్ టుడే): భారత జాగృతి యూకే (బిజెయూకే) యువజన విభాగానికి ఇంచార్జి గా ఉండ్రాళ్ళ ప్రశాంత్ ను జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరియు యూకే అధ్యక్షులు సుమన్ రావు బల్మూరి లు నియమించడం జరిగింది. యువ గళం, యువ బలం జాగృతి కి ఎంత గానో అవసరముంది, జాగృతి యూకే విభాగం చేస్తున్న సేవ, సాంస్కృతిక కార్యక్రమాలకు యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ వారిని భాగస్వామ్యం చేయాలనీ అందుకే కూకట్ పల్లి కి చెందిన ప్రశాంత్ తెలంగాణ రాష్ట్రం కోసం ఆనాడు ఉద్యమం లో పాల్గొన్నారు. ప్రశాంత్ లాంటి ఉద్యమ కారుడు, యూకే లో విద్యార్థి గ ఉంటూ పలు జాగృతి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ తన వంతు కృషి చేయడం వలన ఈ రోజు ఇంచార్జి పదవి తో గౌరవించడం జరిగిందని జాగృతి యూకే అధ్యక్షులు సుమన్ రావు బల్మూరి పత్రిక ప్రకటనలో భాగంగా తెలిపారు, ఈ సందర్భంగా భారత జాగృతి రాష్ట్ర జనరల్ సెక్రటరీ నవీన్ ఆచారి, జాగృతి కార్యవర్గ సభ్యులు మరియు జాగృతి యూకే సభ్యులు అందరు ప్రశాంత్ కి అభినందనలు తెలిపారు. అనంతరం ప్రశాంత్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నాడు అదే బాధ్యతలు అందించినందుకు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరియు జాగృతి యూకే అధ్యక్షులు సుమన్ రావు బల్మూరి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.



## పసందుగ ఈ నలుగురు పరిచయ వేదిక

కూకట్‌పల్లి: ప్రముఖ సంస్థ సూర్య చంద్ర అధ్వర్యంలో ఆదివారం కూకట్‌పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ హాల్ లో ఈ.. నలుగురి షార్ట్ ఫిల్మ్ నటీనటుల పరిచయం వేదిక పసందుగా జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా. చిల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మోహన్ చంద్ర యే కార్యక్రమం చేసిన విలక్షణంగా నిర్వహిస్తారు అని ఆయన అభినందించారు.జ్యోతిష్య రత్న డా. భాగ్యలక్ష్మి, ఇంద్రజాలికుడు అర్జున్, వాస్తు నిపుణులు సన్ముఖ్ రావు అవార్డులు బహుకరించి ప్రశంసించారు.నాట్య గురువు మంజునాథ్ నాట్యం, అర్జున్ మ్యాజిక్ అందర్నీ కట్టుకుంది.ఈ నలుగురు షార్ట్ ఫిల్మ్ కి కథ,దర్శకత్వం వస్తున్న మోహన్ చంద్ర,స్క్రీన్ ప్లే, మాటల రచయిత, దర్శకత్వ పర్యవేక్షకుడు, నటుడు ప్రేమ్ రోహిత్,సంగీత దర్శకుడు ఉదయ్ కుమార్, కరాటే మాస్టర్, నటుడు రమేష్, నటుడు నంద కిషోర్, పావని, శ్రీనివాస్ రావు, శివసత్యనారాయణ,నటి వైష్ణవి లు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన మాట తప్పిన కేటీఆర్... ఏ ముఖం పెట్టుకొని ఉప్పల్ కొస్తావు

### ఉప్పల్ మాజీ బిజెపి ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



ఉప్పల్,జూన్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి):- నిరసన ఊరేగింపులు, వ్యాపారవేత్తల ఉప్పల బంద్, గృహనిర్బంధాలు అక్రమ అరెస్టులు,ముందస్తు అరెస్టులు, నడుమ సాగుతున్న కేటీఆర్ పర్యటన అని ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ అన్నారు. సోమవారం ఆయన పిలుపుమేరకు పిలుపుమేరకు స్వచ్ఛందంగా ఉప్పల్లో ఒకవైపున ప్రజలు బంద్ పాటిస్తూనే మరొకవైపున మాట ఇచ్చి మాట తప్పిన కేటీఆర్ ఏ ముఖం పెట్టుకొని ఉప్పల్ కోస్తావు అని ప్రశ్నిస్తూ బిజెపి ఆధ్వర్యంలో ఊరేగింపు అడ్డుకున్న పోలీసులు ఘట్కేసర్ పీఎస్ కి తరలింపు విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి పనుల ప్రారంభ ముసుగులో కేటీఆర్ ఒక్కొక్క కంపెనీ ఉప్పల్ పారిశ్రామికవాడలో కొంటూ వస్తున్నాడని ప్రభాకర్ తీవ్రంగా ఆరోపించారు. మీ మిషన్ కాకతీయ అమలు ఏమైంది నల్లచెరువు రామంతపూర్ పెద్ద చెరువు చిన్న చెరువు దుస్థితి చూడు అని నిలదీశారు. జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ భూగర్భ డ్రైనేజీ కొరకు 50 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు కక్కిరేని చేతన, బండారు శ్రీవాణీ, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి, గౌరిగే కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, గోనె అంజయ్య, రేవల్లి రాజు, అసెంబ్లీ అధికార ప్రతినిధులు మచ్చ లక్ష్మణ్ గౌడ్, ఇట్లం నర్సింహారెడ్డి, గొనే శ్రీకాంత్, రెడ్డి, దేవేందర్ రెడ్డి, కాకేరేణి హరీష్,బండారు వెంకట్రావ్, ఆనంద్ గౌడ్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, మరియు నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్‌లో సమస్యలు పరిష్కరించాలి

### మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేసిన అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి




ఉప్పల్,జూన్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ స్కైవాక్, శిల్పారామం మల్టీపర్పస్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావును, ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి కలిసి ఉప్పల్ భగాయత్ లో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భగాయత్‌లో ఉన్నటువంటి సమస్యలలో భాగంగా మంచినీటి సరఫరా, అస్తవ్యస్తమైన రోడ్లు, వీధి దీపాలు, కమ్యూనిటీ హాల్ డెవలప్మెంట్, స్మశానం, అదేవిధంగా పలు సమస్యలను లేఖ పూర్వకంగా అందజేశారు. అందుకు మంత్రి స్పందిస్తూ రాష్ట్ర మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డిని, ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు భేతిసుభాష్ రెడ్డిని అదేవిధంగా నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌ని తీసుకొని వారి నివాసానికి రావాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోనె అర్జున్ రెడ్డి. మోహన్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి.రాజేశ్వరరావు. వనం రంగయ్య. పిసాటి అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టిడిపి యువ నాయకుడు భాస్కర్ రావు జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి:జూన్ 26(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం లో కూకట్ పల్లి స్థానికులైన టిడిపి యువ నాయకుడు భాస్కరరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా కాసాని వీరేష్ ముదిరాజ్ భాస్కర్ రావు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ భాస్కరరావుకు ఆ దేవుడి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని అలాగే టిడిపి గెలుపుకై తన వంతు కృషి చేయాలని రాబోయే రోజుల్లో తను ఉన్నత స్థానంలో ఉండాలని కొనియాడారు. భాస్కర్ రావు మాట్లాడుతూ నాకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఎల్లప్పుడూ మీ ప్రేమ ఆదరణ ఇలాగే ఉండాలని రాబోయే రోజుల్లో పార్టీకి తన శాశక్తుల కృషిచేసి పార్టీ గెలుపుకై తోడుంటానని తెలియజేస్తూ మనస్ఫూర్తిగా మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో క్రాంతి, నాగేష్, నిఖిల్, అజయ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం 27 జూన్ 2023

# కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాష్ట్రం అధోగతి..!

## రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పెద్దపెల్లి: (వాయిస్ టుడే న్యూస్): కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని, 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రజలకు ఒరగబెట్టిందేమిటని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం పట్టణంలో ఆదివారం ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే చందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..పట్టణ ప్రజలు జీరో పాయింట్ నుండి సభాస్థలి వరకు కోలాటాలు, మంగళహారతులు, ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక మజీద్ కార్నర్ లోని అంబేద్కర్ విగ్రహానికి చందర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తూ..దేశ ప్రజల అభిమానాన్ని పొందారని, ఆయన పాలనను ప్రజలంతా స్వాగతిస్తున్నారని అన్నారు. సమైక్య పాలనలో కాంగ్రెస్ 70 ఏళ్లు పాలించిందని, తెలంగాణను అభివృద్ధికి, సంక్షేమానికి ఆమడదూరం పెట్టిందన్నారు. గతంలో పెన్షన్ రూ.200లు కంటితుడుపు చర్యగా అందించారన్నారు. గత ప్రభుత్వంలో నిరుపేద వర్గాల ప్రజలు ఎలాంటి సంక్షేమం లేకుండా, అభివృద్ధి లేకుండా జీవనం సాగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పవర్ హౌజ్ కూలదోసి, బిపిఎల్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టు నిర్మాణం కాకుండా ప్రజలను రోడ్డున పడేసిన ఘన చరిత్ర కాంగ్రెస్ ది కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు శాప్ చైర్మన్ గా కొనసాగిన మక్కాన్ సింగ్ రామగుండం నియోజకవర్గం ప్రజలకు ఏం ఒరగబెట్టారని ప్రశ్నించారు. అభివృద్ధికి నోచుకోక తెలంగాణ ప్రజలు తల్లడిల్లుతున్న క్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ స్థాపించి.. అన్ని వర్గాల పోరాటాలతో, ఉద్యమంతో తెలంగాణను సాధించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ సారథ్యంలో భారతదేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. వృద్ధులకు, వితంతు వులకు రూ.2,016లు, వికలాంగులకు రూ.3,016లు పెన్షన్ అందిస్తూ ఆర్థిక భరోసాగా నిలిచారన్నారు. నిరుపేద యువతుల పెళ్లిళ్లు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పేరిట రూ. 1లక్షా116లు అందిస్తూ ఇంటి పెద్దన్నగా కెసిఆర్ నిలిచారన్నారు. అంతేకాకుండా రైతేరాజుగా భావిస్తున్న భారతదేశంలో రైతుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పంటసాయంగా రైతుబంధు, రైతుబీమాలాంటి పథకాలను అమలు చేస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ బీడు భూములను పంటపొలాలుగా సస్యశ్యామలం చేశారన్నారు. గత ప్రభుత్వంలో ఇల్లు కట్టుకోవడానికి రూ.50 వేల ఆర్థిక సాయం అందించే వారని, సీఎం కేసీఆర్ మహిళల పేరిట గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షల అందించడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల శ్రేయోభిలాషి అన్నారు. గత ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజానీక సంక్షేమం కోసం తరతరాలుగా నిలిచిపోయే విధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ క్రమంలోనే నిరుపేద ప్రజల ఆరోగ్యం కోసం మెడికల్ కళాశాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ని మెప్పించి ఒప్పించి తీసుకువచ్చానని, ఈ కళాశాలలో ఉచితంగా కార్పొరేట్ వైద్యంతోపాటు వైద్య పరీక్షలు, మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా స్థానిక యువత ఉపాధి కోసం ఐటీ పార్క్, ఇండస్ట్రియల్ పార్కులను సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వాహన దారుల కోసం సౌకర్యవంతమైన రోడ్లను ఏర్పాటు చేశామన్నారు. రిజిస్ట్రేషన్ ల కోసం జిల్లా కేంద్రానికి ప్రజలు తరలి వెళ్లకుండా.. రామగుండం లోనే సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ ఇన్చార్జి బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కన్నూరి సతీష్ కుమార్, అమ్రిన్ ఫాతిమా - సలీం బేగ్, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ప్రైవేటు బస్సు బోల్తా 40 మందికి పైగా గాయాలు...!

పెద్దపల్లి జిల్లా (వాయిస్ టుడే): ప్రైవేటు బస్సు బోల్తా పడి పెద్ద సంఖ్యలో ప్రయాణికులు గాయపడిన ఘటన.. పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి వద్ద చోటుచేసుకుంది. పెద్దపల్లి జిల్లా రామగుండంకు చెందిన ముస్లిం కుటుంబం బంధువులతో కలిసి హైదరాబాద్ లో పెళ్ళికి వెళ్లి సోమవారం రామగుండం తిరిగి వచ్చే క్రమంలో కాట్నపల్లి వద్ద అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 40 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ- పల్లే పల్లెకు విజ్జన్న అనే నినాదంతో పాదయాత్ర చేస్తుండగా బస్సు ప్రమాద విషయం తెలిసిన వెంటనే హుటా హుటిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, వైద్యులతో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యాన్ని అందించాలని వారిని కోరారు గాయపడిన వారిని పరామర్శించి అధైర్య పడవద్దని మనోధైర్యాన్ని ఇచ్చారు.



## మేయర్‌పై అవిశ్వాసం లేదు బిఆర్ఎస్ కార్పొరేటర్లు...!

గోదావరిఖని (వాయిస్ టుడే): బిఆర్ఎస్ కార్పొరేటర్ల మంతా సమైక్యంగా ఒకే కుటుంబంగా కలసి మెలిసే ఉన్నామని, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణ వేణి, బాలరాజ్ కుమార్, కవితా సరోజినీ, శంకర్ నాయక్, నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, తానిపర్తి గోపాల రావు, కల్వల సంజీవ్, జె వి రాజు, బొడ్డు రవీందర్ ప్రకటించారు. కాంట్రాక్టర్ లతో సమన్వయం చేసుకొని అసెంబ్లీ ఎన్నికల కోడ్ కంటే ముందే నగర పాలక సంస్థ ప్రతిపాదించిన డివిజన్ లలో అభివృద్ధి పనులు పూర్తి చేయించడంపై కార్పొరేటర్లు ఇటీవల సమావేశమై చర్చించారని దాంతో ఈ సమావేశంపై వివిధ రకాల ఊహాగానాలు ప్రచారమయ్యాయని అన్నారు. తమలో వర్గాలు లేవని, ఏ ఒక్క కార్పొరేటర్ కు కూడా మేయర్ పై అవిశ్వాసం పెట్టాలనే ఆలోచన కూడా లేదని, అలాంటి ప్రస్తావన కూడా సమావేశంలో రాలేదని తెలిపారు. పార్టీ విధేయత కు కట్టుబడి రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తున్నామనితెలిపారు . తమ పాలక వర్గం హయాం లో అన్ని డివిజన్ లలో అభివృద్ధి జరిగిందని తెలిపారు.

## వరంగల్ జిల్లాలో రోడ్డు ప్రమాదం.. నలుగురికి గాయాలు



వరంగల్ (వాయిస్ టుడే): వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సాయంత్రం రోడ్డు ప్రమాదం సంభవించింది. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని శంభునిపేట హంస బేకరి వద్ద జరిగిన ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు బీఈడీ విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అంబులెన్సు ద్వారా గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వీధి కుక్కల నుండి స్కూల్ పిల్లల్ని రక్షించండి

### బీఎస్పీ తూర్పు నాయకుల డిమాండ్



వాయిస్ టుడే (వరంగల్) ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాల లు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో ఎక్కడ చుసిన పదుల సంఖ్యలో వీధికుక్కలు పలు చోట్ల దర్శనం ఇస్తున్నాయని,బడి పిల్లలు ఒస్తు పోతు ఉంటే రాష్ట్రము లో వీధి కుక్కల దాడులతో చిన్న పిల్లల ప్రాణాలు పోయిన సంఘటనలు తెలిసి కూడా నిర్లక్ష్యం తో అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని,దీనిపై బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా కండిస్తుందని,ఇకనైనా ప్రభుత్వం స్పందించి, వరంగల్ తూర్పు లోని 24 డివిజన్లలో మురికి వాడల్లో ఎక్కడ పడితే అక్కడ ఉన్న వీధి కుక్కలతో చిన్న పిల్లలకు వృద్ధుల ప్రాణలకు రక్షణ కల్పించాలని అలాగే కోతుల బెడదా సమస్యలు కూడా కొన్ని డివిజన్ లలో ఉన్నాయని దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోని వాటిని బంధించి నగర ప్రజలకు రక్షణ కల్పించాలని వరంగల్ మున్సిపల్ కమిష్ణర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్, జిల్లా నాయకులు జన్ను అనిల్, వణం మహేందర్, తూర్పు నాయకులు జన్ను నీలిమ. శ్యామ్ సుందర్, ఎండీ రఫి, లోకేష్, రాజ్ కుమార్,ఎండీ అబీద్ లు పాల్గొన్నారని వారు తెలిపారు.



## మట్టేవాడ గౌట్ హై స్కూల్‌లో సైబర్ నేరాల పై షీ టీమ్ అవగాహనాసదస్సు

వరంగల్ (వాయిస్ టూడే): మహిళల పై జరిగే నేరాలు, అఘాయిత్యాలు అత్యాచారయత్నాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని,ఎల్లప్పుడు జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సబ్ఇన్స్పెక్టర్ కుమారస్వామి అన్నారు. సోమవారం మట్టేవాడ గవర్నమెంట్ హై స్కూల్ లో దాదాపు 150 మంది విద్యార్థులతో సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.విద్యార్థులు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని ఈ సందర్బంగా అయన అన్నారు.మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సి. పి. గారి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్. ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి మరియు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. విద్యార్థులకి సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మరియు ఉపాధ్యాయులతో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు. నేటి కాలంలో విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రయాణాలు చేసేటప్పుడు అపరిచిత వ్యక్తులతో ఎలాంటి విషయాలను, ఫోన్ నంబర్లను, ఫోటోలను షేర్ చేసుకోవద్దని, సోషల్ మీడియాలో పరిచయమైన వారితో ఎలాంటి వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకోవద్దని, ప్రేమ పేరుతో వాళ్లు చెప్పే మాటలను నమ్మి తల్లిదండ్రులకు తెలుపకుండా తెలియని ప్రదేశాలకు వెళ్లకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ వీరేందర్, మహిళా కానిస్టేబుల్ పూర్ణ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయ లు ప్రభాకర్, అనిత, యాస్మిన్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇంక ఎప్పుడు

పరకాల(వాయిస్ టుడే) నియోజకవర్గం ప్రాంత ప్రజలకు పంట నష్టం పరిహారం అందివాలి అని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కి వినతి పత్రం అందజేసిన పిసిసి సభ్యులు,పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గత మార్చి నెలలో కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం గతంలో ఎంతో హడవిడి చేసి గంటలో వస్తాయి ఇప్పుడు వస్తాయి అప్పుడు వస్తాయి అని ప్రభుత్వం కాలయాపన చేస్తుంది,ఇన్ని రోజులు కాలం గడుపుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవ్వడంతో రైతులకు కనీసం పెట్టుబడిగా నైనా ఉపయోగపడుతుంది అని రైతులకు ఆశ ఉండేది.కానీ ఇప్పటికి 4నెలలు కాలం గడుస్తున్నా ఇంత వరకు నష్ట పరిహారం ఇవ్వడం లేదు ఈ వారం లోపు రైతులందరికి నష్టపరిహారం ఇవ్వనియెడల కాంగ్రెస్ పార్టీ పక్షాన పలు విధాల, ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది,కావున త్వరగా రైతులకు నష్ట పరిహారం ఇప్పించి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుకుంటున్నాము.


ఈ కార్యక్రమం లో వారి వెంట గీసుగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, శాయంపేట ఎంపీటీసీ కాగిత బిక్షపతి,కొమ్మల ఎంపిటిసి మణి గోపాల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారపు స్వామి,గీసుగొండ గ్రామ ఎంపీటీసీ దౌడు భరత్, కో ఆప్షన్ రహీం జిల్లా ఎస్సి సెల్ వైస్ చైర్మన్ దుపాకి సంతోష్ కుమార్,జిల్లా నాయకులు సాయిలు ప్రభాకర్,బీసీ సెల్ మండల అధ్యక్షులు వజ్ర రాజు, చవాల నాయక్,ఎలుకుర్తి గ్రామ ప్రధాన కార్యదర్శి గరంపెల్లి రమేశ్, సుమన్,పాష మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆలుగడ్డల మాలల అలంకరణలో ధర్శనమిచ్చిన దుర్గాభవానీ అమ్మవారు

కరీంనగర్ జూన్ 26(వాయిస్ టుడే )కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాలలో భాగంగా సోమవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారు ఆలుగడ్డల మాలల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఆలయ అర్చకులు విశేష హారతులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు, మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గోన్నారు.

## మహిళ డెస్క్ జర్నలిస్ట్ మరుపట్ల మౌనికను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి



హనుమకొండ : అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ డెస్క్ జర్నలిస్ట్ మరుపట్ల మౌనిక w/o మరుపట్ల జయపాల్ (సీనియర్ జర్నలిస్ట్, హనుమకొండ )యొక్క ఆరోగ్య పరిస్థితి ని ఈ నెల 20 తేదీన వరంగల్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టి కి తీసుకెళ్లడం జరిగింది.ఈ మేరకు మంత్రి స్పందించి ఆదివారం హన్మకొండ అలంకార్ లో ఉన్న జర్నలిస్ట్ మౌనిక నివాసానికి వెళ్లి ను మంత్రి పరామర్శించి భరోసా ఇచ్చారు.

ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ... మౌనిక ఆరోగ్య సమస్య ను సీఎం కే సి ఆర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరుపున వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.వారి యొక్క కుటుంబ సమస్య ను సీఎం కు వివరించి ఆపరేషన్ కి కావలసిన ఏర్పాట్లు చేసి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం మౌనిక భర్త మరుపట్ల జయపాల్ సీనియర్ జర్నలిస్ట్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అన్ని జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, తోటి జర్నలిస్ట్ మిత్రులు నా యొక్క కుటుంబాన్ని ఆదుకొని ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతున్నాము.

# కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు బాగున్నాయి

## కేంద్ర ఎన్నికల సంఘం ఈవీఎం నోడల్ ఆఫీసర్ అబాసాహెబ్ ఆత్మరామ్ కావాలే



కరీంనగర్, జూన్ 26 (వాయిస్ టుడే): రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తమవుతూ కరీంనగర్ జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం చేస్తున్న ఏర్పాట్లు బాగున్నాయని కేంద్ర ఎన్నికల సంఘం ఈవీఎం నోడల్ ఆఫీసర్ (డిప్యూటీ సీఈఓ మహారాష్ట్ర) అబాసాహెబ్ ఆత్మరామ్ కావాలే అన్నారు.

కరీంనగర్ లోని ఈవియం గోడౌన్ లో రానున్న ఎన్నికల కొరకు నిర్వహిస్తున్న ఈవియం ఎఫ్.ఎల్.సి., వెబ్ కాస్టింగ్, ఈవియంలను భద్రపరచడం మరియు వెబ్ కాస్టింగ్ గదులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కావ్లే మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో చేపడుతున్న ఎఫ్ ఎల్ సి, ఎన్నికల ఏర్పాట్లు ఈసీఐ నిబంధనల ప్రకారం బాగున్నాయని ఆయన తెలిపారు. ఎఫ్.ఎల్.సి నిర్వహణ, ఈవియంలో గోడౌన్ లోకి ప్రవేశించడం మొదలు కొని ఈవీయం బ్యాలెట్ యూనిట్( బి యు) కంట్రోలింగ్ యూనిట్(సి యు ),వివిపాట్ యంత్రాల మొదటి దశ చెకింగ్ ప్రక్రియ, మాక్ పోల్ నిర్వహణ, ఈవియంలను భద్రపరిచే గదిని, సమస్యలు తలెత్తిన వాటిని వేరుగా భద్రపరచడం మరియు సిసి కెమరాల ద్వారా నిర్వహిస్తున్న వెబ్ కాస్టింగ్, అలారం, భద్రత సిబ్బంది, వ్యారికేటింగ్ తదితర విషయాలను పరిశీలించడంతో పాటు పలువిషయాలను గురించి జిల్లా కలెక్టర్, సిపి ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎఫ్ ఎల్ సి లో పాల్గొనడం బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, సిపి సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్ లు జి.వి. శ్యాంప్రసాద్ లాల్, గరిమా అగర్వాల్, శిక్షణ సంయుక్త కలెక్టర్ నవీన్ నికోలస్, కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్ కుమార్,ఏ ఓ జగత్ సింగ్, వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ మోహనా చారి , సిపిఐ(ఎం) మేలుకూరి వాసుదేవ రెడ్డి, బీఎస్పీ గాలి అనిల్ కుమార్, బిఆర్ ఎస్ సత్తినేని శ్రీనివాస్ , టిడిపి ఈ రవీందర్ తదితరులు పాల్గోన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అశ్వాపురం జూన్ 26. (వాయిస్ టుడే న్యూస్ )భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ను సోమవారం జిల్లా బిసి అభివృద్ధి అసిస్టెంట్ అధికారి విజయలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె హాస్టల్ లోని రికార్డులను పరిశీలించి, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హాస్టల్ వార్డెన్ టీవీ నరసింహారావుకు సూచించారు. అనంతరం హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ టీవీ నరసింహారావు హాస్టల్ సిబ్బంది రమేష్, రాజారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల ఆర్థిక అభివృద్ధికే రైతుబంధు పథకం

### సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

### చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి




చిగురుమామిడి (వాయిస్ టుడే): రైతుల ఆర్థికఅభివృద్ధి చెందాలన్న లక్ష్యంతోటే, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి పంటకు రైతు బంధును అందజేస్తున్నారని చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు.సోమవారం చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుబంధు పథకంలో భాగంగా ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎకరానికి 5వేల చొప్పున విడతలవారీగా వారి ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతు బంధు పథకాన్ని వినియోగించుకుని తెలంగాణ రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో దోహదపడుతుంది అన్నారు. చిగురుమామిడి సింగిల్ విండో లో విత్తనాలు,ఎరువులు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలియజేసారు.ఈ రబీ సీజన్లో ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో 3,604రైతుల ద్వారా 12 సెంటర్లలో 1,78వేల క్వింటల్ల వరి ధాన్యం సేకరించి పూర్తిస్థాయిలో చెల్లింపులు కూడా చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని గౌరవనీయులైన ఎమ్మెల్యే సతీష్ కుమార్ గారి సహకారంతో పూర్తి చేయడం జరిగిందని తెలుపుతూ స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు, రైతులకు మరియు కార్యక్రమంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా చైర్మన్ జంగా రమణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



## మంత్రివర్గంలో తెలంగాణా ద్రోహులకు స్థానం కల్పించిన కెసిఆర్

### నవాబుపేట గ్రామంలో పల్లె పల్లెకు ప్రవీణ్ రెడ్డి గడపగడపకు కాంగ్రెస్

చిగురుమామిడి (వాయిస్ టుడే): మంత్రి వర్గంలో తెలంగాణ ద్రోహులకు సీఎం కేసీఆర్ మంత్రి,ఎమ్మెల్సీ పదవులను అంట కట్టారని హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ధ్వజమెత్తారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో పల్లె పల్లెకు ప్రవీణ్ రెడ్డి, గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నవాబుపేటకు వచ్చిన ప్రవీణ్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ప్రజలు విసిగిపోయారని కాంగ్రెస్ ప్రభుత్వం కోసం ప్రజలు ఉత్సాహం చూపిస్తున్నారని అన్నారు.అధికారంలోకి వస్తే ప్రజలకు ఇచ్చే హామీలను ప్రవీణ్ రెడ్డి ప్రజలకు వివరించారు. అనంతరం పెద్ద ఎత్తున యువకులు కాంగ్రెస్ పార్టీలో ప్రవీణ్ రెడ్డి సమక్షంలో చేరారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డితో పాటుగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టు మల్ల రవీందర్,అధికార ప్రతినిధి సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి,నవాబు పేట్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షాబొద్దిన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కాంతాల మహిపాల్ రెడ్డి,బిసి సెల్ అధ్యక్షులు పొన్నం సంపత్, ఓరుగంటి భారతి దేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల లచ్చి రెడ్డి, కూతురు రవిందర్ రెడ్డి,చింతపూల నరేందర్ పటేల్,ఠాకూర్ నరేందర్ సింగ్,అందె మేకలపరశురాములు, కోనేటి రాములు,కాత తిరుపతి,గుంటి ఎల్లయ్య, బోయిని మల్లవ్వ,సాద మాధవరెడ్డి,యూత్ నాయకులు గట్టు ప్రశాంత్,రెడ్డి యాదగిరి,వార్డు మెంబర్ మాడ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొల్లూరి రాజు, గ్రామ శాఖల అధ్యక్షులు చింతపూల నరేందర్ పటేల్,గాదెపాక సునీల్, వడియాల సుధాకర్ రెడ్డి, కుతుబోద్దిన్,నరాల రాజయ్య, వంటకాల సంపత్ రెడ్డి,మాచమల్ల రమణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,వరికోలు సంతోష్,మల్లేశం,రఘు బాబు,గుంటి అయిలయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్‌లను స్థానికులకే కేటాయించాలి

## డబుల్ బెడ్ రూమ్‌లను పరిశీలించిన సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



మేడ్చల్ ప్రతినిధి ( వాయిస్ టుడే ) జూన్ 26 :వ. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ఏరియాల్లో, నియోజకవర్గ ప్రజల సొత్తు అయిన స్థానిక భూముల్లో నిర్మితమవుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నియోజకవర్గ వాసులకు, ఎక్కడికక్కడ స్థానికులకు కేటాయించకుండా వేరే ప్రాంతాల వారికి కేటాయిస్తుండడాన్ని నిరసిస్తూ టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఈరోజు జవహర్ నగర్ లో నిర్మాణం లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పరిశీలించి , ప్రభుత్వానికి నిరసన తెలిపడం జరిగింది.

పరిశీలన అనంతరం హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ,మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నియోజకవర్గ వాసులకే కేటాయించాలి, హైదరాబాద్ నగరంలో విలువైన భూములను ప్రభుత్వం, వారి అనుచరులకు అప్పనంగా తక్కువ ధరకు అమ్ముకుంటుంది. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మించి హైదరాబాద్ నగర వాసులకు కేటాయించడాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుంది, నియోజకవర్గంలో అర్హులైన పేదలు ఎంతోమంది ఉన్నారు. మా భూముల్లో నిర్మితమవుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను మాకే కేటాయించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేయడం పట్ల అభ్యంతర ఏమిటని నిలదీశారు. ఇంత జరుగుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మంత్రి మల్లారెడ్డి, నియోజకవర్గ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, కేవలం 10 శాతం ఇళ్ళను మాత్రమే నియోజకవర్గ ప్రజలకు కేటాయిస్తామని మంత్రి మల్లారెడ్డి సిగ్గు లేకుండా చెప్పడం నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతోమంది స్థానిక పేదలు ఇళ్ళ కోసం దరఖాస్తు చేసి ఉన్నారని చెప్పుకొచ్చారు. నిర్మాణం పూర్తి అయిన ఇళ్ళను వెంటనే స్థానికులకు కేటాయించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేమే గృహ ప్రవేశాలు చేసి స్థానికులకు అప్పచెబుతామని అన్నారు. మంత్రి మల్లారెడ్డి ఇప్పటికైనా కళ్ళు తెరిచి నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరగకుండా వెంటనే స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడికక్కడ స్థానికులకు ఇళ్ళ పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు ఇంత అన్యాయం చేస్తున్న మంత్రి మల్లారెడ్డిని,బి ఆర్ యస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపితేనే మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘణపురం గ్రామ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి, జవహర్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరిశెట్టి కిరణ్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బద్దినేని అనంతలక్ష్మి, ఎస్సీ సెల్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ గండి సునీత, ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి ,మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్వేల్ శంకర్, నర్సింగ్, మహిళా నాయకురాళ్ళు చింత విజయ, రేసు లక్ష్మి, జోగి సునీత, సరిత, జయమ్మ, సరిత ,కుమార్, కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## సత్వర సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

### – జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

కరీంనగర్, జూన్ 26 (వాయిస్ టుడే: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 212 ధరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులతో అర్జీదారులు విన్నవించే సమస్యలను గురించి అధికారులు తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జట్పి సిఈఓ ప్రియాంక, ట్రైని కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గోన్నారు.

## జులై 1న నిర్వహించు గ్రూప్ 4 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### –అదనపు కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్



కరీంనగర్, జూన్ 26 (వాయిస్ టుడే): జులై 1న జరుగు గ్రూప్–4 పరీక్షలకు ఏర్పాట్లను పూర్తిచేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 1న నిర్వహించనున్న గ్రూప్–4 పరీక్షల కొరకు మొదటి పేపర్ ను ఉదయం 10 గంటల నుండి 12:30 వరకు తిరిగి 2వ పేపర్ ను మద్యాహ్నం 2:30 నుండి 05:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలను వ్రాసే అభ్యర్థులు పేపర్ 1 అభ్యర్థులు ఉదయం 8 గంటల నుండి 9:45 లోగా, మద్యాహ్నం పేపర్2 1.00గంట నుండి 2:15 లోగా పరీక్షా కేంద్రం లోపల ఉండాలని, ఖచ్చితంగా ఉదయం 9:45, మధ్యహ్నం 2:15 తరువాత గేట్లను మూసివేయడం జరుగుతుందని, ఆ తరువాత ఎవరిని అనుమతించడం కుదరదని తెలిపారు. గ్రూప్ 4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.ద



## ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

### –జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, జూన్ 26 (వాయిస్ టుడే) ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు, ఫిర్యాదులకు సంబంధిత అధికారులు స్పందించి, సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి.సత్య ప్రసాద్, ఎన్. ఖీమ్యా నాయక్ తొ కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించి, అట్టి దరఖాస్తులకు సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 49 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో డి. ఆర్. వో శ్రీనివాస్ రావు, వేములవాడ ఆర్. డి. వో. పవన్ కుమార్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.



## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

మఖ్తల్ జూన్ 26 (వాయిస్ టుడే) మక్తల్ పట్టణ కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి ఎమ్మార్వో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం అధ్యక్షుడు బి గోపాలం మాట్లాడుతూ పెన్షనర్లు వివిధ ఆరోగ్య కారణాలతో ఆసుపత్రులలో లక్ష రూపాయల బిల్లులు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. పెండింగ్ లో ఉన్న డి ఏ లను ప్రకటించాలని అన్నారు. పిఆర్సి సిఫారసులకు అనుగుణంగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి భాస్కర్, ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్, కిష్టయ్య గౌడ్, సిద్ధి లింగయ్య, మల్లికార్జున్, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంపై చిత్తశుద్ధి లేని రాష్ట్ర ప్రభుత్వం

## విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే తగిన గుణపాఠం చెప్తాం: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనగరపు రజనీకాంత్




కరీంనగర్, జూన్ 26( వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ప్రతిమ మల్టీప్లెక్స్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించి, కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఏ ఒక్క విద్యార్థి కూడా ఇప్పటివరకు పుస్తకాలు పంపిణీ చేసిన దాఖలాలే లేవు అదేవిధంగా విద్యార్థుల రావాల్సిన దుస్తువులు రెండు జాతలు తక్షణమే ఇవ్వాలని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కూడా ఏ ఒక్క విద్యార్థికి పూర్తిస్థాయిలో స్కాలర్షిప్ గాని రియంబర్స్మెంట్ గాని విడుదల కాక ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు విద్యార్థులను మీ రియంబర్స్మెంట్ మీరు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తాం, ఎగ్జామ్ రాయనిస్తాం అని ఇబ్బంది పెడుతున్న పరిస్థితి జిల్లాలో కనిపిస్తుంది. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక చార్జీలు పెంచుతున్నామని ప్రకటన తెలిపి నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు కూడా సర్కులర్లు జారీ చేయలేదు. అదేవిధంగా అద్దె భవనంలో ఉన్న సంక్షేమ హాస్టల్ లకు నూతన సొంత భవనాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 16 మండలాలు ఉంటే ఏ ఒక్క మండలానికి కూడా రెగ్యులర్ ఎంఈఓ లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకున్న నాధుడే లేడని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా రెగ్యులర్ ఎంఈఓ ను నియమించాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడి రోజు రోజుకి పెరుగుతున్నా కానీ ఏ ఒక్కరోజు కూడా విద్యాశాఖ అధికారి వాటిని పర్యవేక్షణ చేసిన పరిస్థితి కనబడడం లేదు లక్షలాది రూపాయలు తల్లిదండ్రుల నుండి దోపిడి చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారి ఎందుకంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు అన్నారు విద్యాశాఖ అధికారి కమిషన్లకు కక్కుతి పడే ప్రైవేట్ విద్యాసంస్థలను పర్యవేక్షణ చేయడం లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రైవేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. బిసి సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు దరఖాస్తులు ఆన్లైన్ పద్ధతిలో ఉండడం వలన గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు ఎలా అప్లై చేసుకోవాలో తెలియక చదువు మానివేసే పరిస్థితి ఉంది కావున బిసి దరఖాస్తు ఆన్లైన్ పద్ధతి రద్దు చేయాలని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం పూజ, జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ , జిల్లా ఉపాధ్యక్షులు తిప్పారపు రోహిత్ , వినీషా, శ్రీజ సహాయ కార్యదర్శి వినయ్, మనోజ్ జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్ , నాగుల శివ, సందేశ్, సందీప్, నాయకులు శ్రీజ, పావని, సవిత, అరుణ, తభూసం, సుదీర్, అఖిల్, మహేష్, మధు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ సాయుధ దళ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, జూన్ 26 (వాయిస్ టుడే) సోమవారం రోజున తంగాలపల్లి మండలం తడూర్ వద్ద గలా జిల్లా పోలీస్ సాయుధ దళ కార్యాలయాన్ని సందర్శించి ఆర్.ఐ అడ్మిన్ విభాగం, మోటార్ ట్రాన్స్పోర్ట్ విభాగం, హెూమ్ గార్డ్ విభాగాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తనిఖీల్లో భాగంగా సాయుధ దళ కార్యాలయంలో ఉన్న సిబ్బంది ఎవరెవరు ఎక్కడెక్కడ విధులు నిర్వహిస్తున్నారు, సెక్యురిటి విభాగంలో ఎవరెవరు విధులు నిర్వహిస్తున్నారు అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు వారి విధులకు సంబందించిన రికార్డ్స్ లను పరిశీలించారు. ఆర్. ఐ అడ్మిన్ స్టోర్ కు సంబందించిన ఆర్ ఐ స్టోర్ స్టాక్ లెడ్జర్, ప్రభుత్వ ప్రాపర్టీ రిజిస్టర్, లోకల్ పర్చేస్ రిజిస్టర్ ,యాక్షన్ బీడ్ రిజిస్టర్, కండామినేషన్ రిజిస్టర్ లను పరిశీలించి స్టోర్ ను ఏ విదంగా నిర్వహిస్తున్నారు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. డాగ్ స్క్వాడ్ రికార్డ్స్ ను పరిశీలించి డాగ్ స్క్వాడ్ పని తీరును పరిశీలించారు. బీడీ టీం (బాంబ్ డిస్పోసల్ టీం) కు సంబందించిన రికార్డ్స్ ను , టీం సభ్యులు వాడే ఇన్స్ట్రుమెంట్స్ పరిశీలించారు.మోటార్ ట్రాన్స్పోర్ట్ సెక్షన్ కు సంబందించిన వాహనాలను, వాటి పని తీరును ఎం టి సెక్షన్ ఆర్.ఐ ని అడిగి తెలుసుకున్నారు. ఆ సెక్షన్ కు సంబందించిన మోటార్ ట్రాన్స్పోర్ట్ రిటర్న్స్ ,లాగ్ బుక్, వెహికిల్ హియర్ చార్జెస్ రిజిస్టర్,వ్ వెహికిల్ రిపేర్ రిజిస్టర్, ఆర్. వి చెక్ రిజిస్టర్ రికార్డ్స్ ను పరిశీలించారు.హెూమ్ గార్డ్ సెక్షన్ కు సంబంధించి ఎవరెవరు ఎక్కడ పని చేస్తున్నారు అని తెలుసుకున్నారు. వారికి సంబంధించిన వెల్ఫేర్ క్యాష్ రిజిస్టర్, ఓ డి. క్యాష్ బుక్ రిజిస్టర్, అటాచ్మెంట్ రిజిస్టర్ ఇతర రికార్డ్స్ ను పరిశీలించారు. ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ సిబ్బందికి ఏమైనా విధులకు సంబందించిన సమస్యలు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని, సిబ్బంది సర్వీస్ కు సంబంధించి లివ్ లు, సిక్, ప్రమోషన్,ఈఎల్ మొదలైనవి హెచ్ఆర్ఎం ఎస్ అప్లికేషన్ ద్వారా మాత్రమే అయ్యేటట్లు చూడాలని అందుకు సంబంధిత రైటర్స్ బాధ్యత తీసుకోవాలని అన్నారు. సిబ్బంది అందరూ కూడా క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని,బందోబస్తు విధులలో,ఎస్కార్డ్ డ్యూటీల సమయంలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఎలాంటి పరిస్థితులను అయిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎస్పీ వెంట ఆర్.ఐ లు కుమారస్వామి, రజినీకాంత్, యాదగిరి, ఆర్.ఎస్.ఐ లు శ్రీనివాస్, శ్రవణ్, రమేష్, సాయి కిరణ్, సిబ్బంది ఉన్నారు.

## పాఠశాలల బంద్ విజయవంతం: ఎబివిపి రాకేష్




కరీంనగర్, జూన్ 26( వాయిస్ టుడే): ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ పంపిణీ చేశారని అదేవిధంగా ఖాళీగా ఉన్న అధ్యాపక అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేయాలని మండల విద్యా శాఖ అధికారి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి దశబ్ది కాలం గడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక ఉపాధ్యాయ కొరత ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పట్ల సవతి ప్రేమ చూపిస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల లో నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న వాటిపైన ఎలాంటి చర్యలు లేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ పాఠ్యపుస్తకాలు యూనిఫారంలు మొదలుకొని ఇష్టానుసారంగా విద్యను పూర్తిగా వ్యాపారంగా మారుస్తున్న అధికారుల మౌనం దేనికి సంకేతం అని వారు ప్రశ్నించారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల పట్ల చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నపించిన కూడా పట్టించుకోకపోవడం, వ్యవహరిస్తున్న తీరు వారు తీవ్రంగా ఖండించారు. ఇకనైనా ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలకడం మానుకొని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల పైన చట్టరీత్యా చర్యలు తీసుకొని వాటి యొక్క గుర్తింపు రద్దుచేసి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని వెంటనే నియమించాలి. మూతపడినటువంటి ప్రభుత్వ పాఠశాలను తిరిగి పున ప్రారంభించాలని అలాగే పాఠశాలల్లో ల్యాబ్ లు లైబ్రరీలు సంబంధించిన ఎక్విప్మెంట్స్ తో ఏర్పాటు చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు తోడ్పడే విధంగా పూర్తిస్థాయిలో విద్యను అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణు, నందు జోనల్ ఇన్చార్జులు నితీష్, శ్రీ వర్ధన్, నగర సంయుక్త కార్యదర్శులు రాకేష్, వంశీ సంహిత్, కార్యకర్తలు సిద్ధార్థ, ప్రదీప్, మధు, రంజిత్, శేషాద్రి, అబ్దుల్ పాల్గొన్నారు.

# నిరుపేద దళిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన BRS నాయకులు డాక్టర్ గోలి మోహన్



వేములవాడ, జూన్ 26 (వాయిస్ టుడే) వేములవాడ నియోజకవర్గం భీమారం మండలం రాగోజిపేట గ్రామానికి చెందిన కొంపల్లి రవి ఇటీవల హఠాన్మరణంతో కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగాలేదని గ్రామస్తులు డాక్టర్ గోలి మోహన్ దృష్టికి తీసుకురాగా ఈరోజు రాగోజిపేట గ్రామంలోని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించి రవి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. రవికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారని వారికి ఎలాంటి భూమి, స్వంత ఇల్లు లేదని తెలపడంతో డాక్టర్ గోలి మోహన్ వెంటనే స్పందించి వారి కుమార్తె చదువుకు సహాయం చేస్తానని భరోసా ఇస్తూ త్వరలోనే రవి భార్య కు ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తానని చెప్పారు. రాబోయే రోజుల్లో వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని రాగోజిపేట గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి యువకులకు చదువు, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఈ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ దళిత కుటుంబాలను ఎవరూ ఆదుకోరని అలాంటిది మేము విషయం చెప్పగానే మా కోరికను మన్నించి ఈరోజు రాగోజిపేట గ్రామానికి వచ్చి ఆర్థిక సహాయం అందించినందుకు మా గ్రామ ప్రజల తరఫున డాక్టర్ గోలి మోహన్ కి కృత్షతలు తెలిపారు. మీలాంటి నాయకుడికి వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యునిగా మా మద్దతును ఇస్తామని తెలిపారు. గ్రామస్తుల ద్వారా గ్రామంలోని సమస్యలను తెలుసుకుని రాబోయే రోజుల్లో తప్పకుండా ఈ రాగోజిపేట గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని డాక్టర్ గోలి మోహన్ అన్నారు. నిరుపేద దళిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఉద్యోగ భద్రతకు హామీ ఇచ్చిన డాక్టర్ గోలి మోహన్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.




## మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

### జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

రాజన్న సిరిసిల్ల, జూన్ 26 (వాయిస్ టుడే) అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా జిల్లా వికలాంగులు, వయోవృద్ధులు , ట్రాన్స్ జెండర్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీ ని ప్రారంభించి, పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ,ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసిందని, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలపడం కోసం ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసిందన్నారు. చిన్న వయస్సులోనే నేడు సమాజంలో యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతూ తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యువత దేశానికి పట్టు కొమ్మలని అలాంటి యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడడంతో వారి భవిష్యత్ అంధకారం లోకి పోతుందని అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడ్డ యువతీ, యువకులు చివరకు నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. భారతదేశాన్ని పెనుభూతం గా మారుస్తున్న మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాలని, ఎవరైనా మాదకద్రవ్యాలు అమ్మినా, కొన్నా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు. విద్యాసంస్థల యాజమాన్యం బాధ్యతాయుతంగా డ్రగ్స్ సరఫరా నియంత్రించడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా పోలీసు శాఖ సైతం మాదకద్రవ్యాల సరఫరాపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. డ్రగ్స్ సరఫరా నియంత్రణకు సహకరించాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, ఉమెన్ ఎంపవర్ కో ఆర్డినేటర్ రోజా, ఏసిడిపిఓ సుచరిత, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి సేవిస్తూ,తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

### -230 గ్రాముల గంజాయి స్వాధీనం



రాజన్న సిరిసిల్ల జూన్ 26 (వాయిస్ టుడే) సిరిసిల్ల రూరల్ సర్కిల్ కార్యక్రమంలో తంగళ్ళపల్లి ఎస్.ఐ లక్ష్మారెడ్డి తో కలసి వివరాలు వెల్లడించిన రూరల్ సి.ఐ ఉపేందర్.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగాలపల్లి మండలం,మండపల్లి డబుల్ బెడ్ రూమ్ వద్ద సోమవారం రోజున గంజాయి అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం రాగా తంగళ్ళపల్లి ఎస్.ఐ లక్ష్మారెడ్డి తన సిబ్బంది నరేందర్ ,సంపత్ తో కలసి 11 గంటల ప్రాంతంలో అక్కడికి వెళ్లిగా ఆ ప్రాంతంలో అనుమానాస్పదంగా ఒక వ్యక్తి తిరుగుతూ కనిపించగ అతన్ని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద 230 గ్రాముల గంజాయి దొరకగా అట్టి వ్యక్తిని పట్టుకొని విచారించగా తన పేరు వడిచర్ల జాన్ ప్రతాప్ రెడ్డి నాంపల్లి గ్రామం వేములవాడ మండలం అని,జాన్ ప్రతాప్ రెడ్డి గంజాయి తగడమే కాకుండా అమ్ముతాడాని, ఇతని మీద వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని అట్టి వ్యక్తిని అరెస్ట్ చేసి 230 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సి.ఐ ఉపేందర్ తెలిపారు..యువతకు పోలీస్ విజ్ఞప్తి గంజాయి లాంటి మత్తు పదార్థాలను సరఫరా చెయ్యడం తాగడం చట్ట రీత్యా నేరం గంజాయి సంబంధిత సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని కోరారు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి అన్నారు.

## మంత్రులకు ఎమ్మెల్యే రమేష్ బాబు ఆహ్వానం



వేములవాడ, జూన్ 26 (వాయిస్ టుడే) వేములవాడ పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాల పనుల ప్రారంభోత్సవాలు, భూమి పూజ, శంకుస్థాపనలకు రావాలంటూ మంత్రులు కే టి రామారావు, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్లకు ఎమ్మెల్యే రమేష్ బాబు ఆత్మీయ ఆహ్వానం పలికారు.పర్యాటకశాఖ ద్వారా రూ.12 కోట్లలతో చేపట్టే గుడి చెరువు సుందరీకరణ పనుల భూమి పూజ కార్యక్రమాన్ని మంత్రి కేటీ రామారావు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా పర్యటక మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను, అదేవిధంగా వేములవాడ పట్టణంలో జరిగే బీసీ బంధు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కూడా బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్లు రావాలంటూ ఆత్మీయ ఆహ్వానం పలికారు ఎమ్మెల్యే రమేష్ బాబు.



## భూపాల్‌కు తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు

కరీంనగర్, జూన్ 26( వాయిస్ టుడే): ప్రధాని మోడీ పాల్గొనే మేరా బూత్ సబ్ సే మజ్బూత్" కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ పరిధి నుండి ఎంపికైన పలువురు మధ్యప్రదేశ్ రాష్ట్రం భూపాల్ కు బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. భూపాల్ కు తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు మాట్లాడుతూ మేరా బూత్ సబ్ సే మజ్బూత్ "కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ప్రసంగం మంగళవారం రోజున ఉందని , ఇట్టి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం సంతోషకరంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఉదయం 11 గంటలకువివిధ మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం అవుతుందని, బిజెపి శ్రేణులను ఉద్దేశించి , పార్టీ బలోపేతం కోసం ప్రధాని మోదీ చేసే సూచనలను , ప్రసంగాన్ని ప్రతి ఒక్కరు వీక్షించాలని ఈ సందర్భంగా కోరారు. భూపాల్ వెళ్లిన వారిలో కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని బిజెపి నాయకులు సింగిరెడ్డికృష్ణారెడ్డి, బల్బీర్ సింగ్,ఈసారి జశ్వంత్,ఉప్పరపల్లి శ్రీనివాస్,ఇసపల్లి మహేష్, ప్రవీణ్ రెడ్డి, వేణు, నిఖిల్‌కు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

## పంట రుణమాఫీని తక్షణమే అమలు డిమాండ్



హుజుర్‌నగర్ జూన్ 26 (వాయిస్ టుడే): స్థానిక ఆర్డిఓ ఆఫీస్ కార్యాలయం వద్ద సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది రైతన్నలతో దాదాపు గంటన్నర సేపు ధర్నా నిర్వహించడం జరిగింది వివిధ డిమాండ్ల లతో కూడిన వినతి పత్రమును సూపరిండెంట్ ప్రభాకర్ గారికి ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ తక్షణమే పంటల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు ధరణిలో ఉన్నటువంటి అనేక లోపాలను 47 తప్పులను సవరించి రైతుల ఇబ్బందుల నుండి ఆదుకోవాలని ఆయన కోరారు. పోడు భూము రైతులకు నేటికీ భూమిపై ఉన్నటువంటి 30,40 సంవత్సరాలుగా సాగు చేస్తున్నటువంటి వాస్తవ పోడు భూమి రైతులందరికీ పట్టాలి వ్వాలని వారు డిమాండ్ చేశారు కేవలం, 10మంది కో 20 మందికో ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తుందని విమర్శించారు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లాల రాములు మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అరికట్టాలని కల్తీ విత్తనాలు అమ్మే వారిపై పిడి యాక్ట్ పెట్టాలని రాష్ట్రంలో అనేక చోట్ల కల్తి విత్తనాలను గుర్తించి పట్టుకుంటున్నప్పటికీ ఎక్కడ పీడి యాక్ట్ పెట్టలేదని తక్షణమే పీడీ యాక్ట్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పోజు సూర్యనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సబ్సిడీపై విత్తనాలు ఎరువులు రైతులకు అందించాలని ట్రాక్టర్ ఉన్న రైతులకు సబ్సిడీపై ఫుల్ వీల్స్, ఆఫ్ వీల్స్,కల్టివేటర్, పట్లర్ అందించాలని కోరారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయ నాయుడు, పోకల వెంకటేశ్వర్లు, దేవర మల్లేశ్వరి మాట్లాడుతూ రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర రావడంలేదని వారన్నారు,తక్షణమే వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి భూసార పరీక్షలు చేసి కార్డులు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్ మామిడి నరసయ్య జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, చిలక రాజ్ శ్రీనివాస్ ,అమరారపు పున్నయ్య,జడ వెంకన్న, పస్యా వెంకటరెడ్డి, సోము గాని కృష్ణ, ఎల్లావుల ఉమా,సుందరి పద్మ కందుల వెంకటేశ్వర్లు అంబటి బిక్షం నాయుడు మామిడి నరసయ్య, పునుగుబాటి వాసుదేవరావు, చిన్నగాని సైదులు, కత్తి శ్రీనివాస్ రెడ్డి, కడియాల అప్పయ్య, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

హుజూర్ నగర్ జూన్ 26 ( వాయిస్ టుడే):జూలై ఒకటో తేదీన ఉదయం 10 గంటలకు కోదాడ పెరిక హాస్టల్లో జరిగే బీసీ సంక్షేమ సంఘం జిల్లా ముఖ్య కార్యకర్త ల సమావేశాన్ని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు హుజూర్ నగర్ లో జరిగిన బీసీ సంక్షేమసంఘం పట్టణ మరియు మండల కమిటీ సమావేశంలో పాల్గొన్నఆయన మాట్లాడుతూ... ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకంలో కొన్ని కులాల వారికి మాత్రమేఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చిందని, కానీ అనేక కులాల వారిని పక్కన పెట్టడం సమంజసంగా లేదని ఆయన అన్నారు. జులై ఒకటో తేదీ ఉదయం 10 గంటలకు కోదాడ పెరిక హాస్టల్లో జరిగే సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి హాజరవుతారని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహా చారి మహిళా నాయకులు చీకూరి లీలావతి గౌరవ అధ్యక్షులు కోలపాటి వెంకటేశ్వర్లు, కొట్టు శేఖర్, నరేష్ సింహాద్రి , అమరయ్య ముషం సత్యనారాయణ, శిరం శెట్టి అచ్చయ్య పాల్గొన్నారు

## అధిక ఫీజులను నియంత్రించండి



హుజూర్‌నగర్ జూన్ 26 (వాయిస్ టుడే): హుజూర్‌నగర్ పట్టణంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని టిడిపి నల్లగొండ పార్లమెంట్ అధికార ప్రతినిధి సోమగాని నరేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు హుజూర్నగర్ మండల ఎంఈఓ సైదా నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, హుజూర్నగర్ పట్టణంలోని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయనీ అంతేకాకుండా షూ, టై, బెల్ట్ ,యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ అమ్మకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఏమాత్రం లెక్కచేయకుండా అమ్మకాలు జరుపుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థికంగా నిలువు దోపిడీ చేస్తున్నాయన్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ కొరకు వేసిన ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య తిరుపతిరావు కమిటీ రిపోర్టును బహిర్గతం చేయాలని కేసీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు బెల్లంకొండ రామజోగి మరియు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఎలక వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి జాతరకు బోనాలు

కోదాడ /నడిగూడెం :జూన్ 26(వాయిస్ టుడే ) కోదాడ నియోజకవర్గంలో నడిగూడెం గ్రామంలో సోమవారం గంగమ్మ తల్లి జాతరకు మందగంపలతో, బోనం కుండలతో, గజ్జల లాగులతో, భేరి చప్పుడులతో యాదవ సాంప్రదాయ ప్రకారం ఊరేగింపుగా గుడి వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్న యాదవులు.



## నరసింహాపురంలో మండల ప్రాథమిక పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డు కట్ట వేయాలి: వేమూరి




మునగాల(వాయిస్ టుడే): మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిన్న ఆదివారం సెలవు దినం కావడంతో కొందరు ఆకతాయిలు మద్యం సేవించి పాఠశాల ప్రాంగణంలో ఉన్న మరుగుదొడ్డి డోర్ రాళ్లతో పగులగొట్టి మద్యం సీసాలను పగులగొట్టిన నేపథ్యంలో సంఘటన స్థలాన్ని పరిశీలించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ అన్నారు అలాగే గతంలో కూడా ఇదే విధంగా మరుగుదొడ్ల మూడు డోర్ లను కూడా ధ్వంసం చేశారని. ప్రస్తుతం పాఠశాల ప్రారంభం అయిన నేపథ్యంలో. ఇలాంటి చర్యల వల్ల విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఇబ్బందులు గురవుతారని అన్నారు అదేవిధంగా ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమాలు భాగంగా నిధులు కేటాయించి పాఠశాల ల అభివృద్ధికి పాటుపడుతుంటే ఇలాంటి చర్యల వల్ల విద్యార్థిని విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు అలాగే పాఠశాలకు డైరెక్ట్





పైపు లైన్ కనెక్షన్ కలిపి పూర్తి స్థాయిలో నీటిని అందించాలని అదే విధంగా పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్ వాడి పాఠశాలకు నల్లా కనెక్షన్ ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాల లో మునుముందు ఇలాంటి అసాంఘిక చర్యలు జరగకుండా గ్రామ పంచాయతీ పాలక వర్గం విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలని. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనంతారపు వెంకటాచారి గ్రామ పెద్దలు బొమ్మ చిన్న వెంకన్న అల్లి చిన్నరామయ్య చెర్వుపల్లి శ్రీనివాస్ అల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## రైతుల ఆర్థిక అభివృద్ధికే రైతుబంధు పథకం... సీఎం కేసీఆర్ కు రుణపడి ఉంటాం

### చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి



చిగురుమామిడి (వాయిస్ టుడే): రైతుల ఆర్థికఅభివృద్ధి చెందాలన్న లక్ష్యంతోటే, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి పంటకు రైతుబంధును అందజేస్తున్నారని చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుబంధు పథకంలో భాగంగా ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎకరానికి 5వేల చొప్పున విడతలవారీగా వారి ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతు బంధు పథకాన్ని వినియోగించుకుని తెలంగాణ రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో దోహదపడుతుంది అన్నారు. చిగురుమామిడి సింగిల్ విండో లో విత్తనాలు,ఎరువులు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలియజేసారు.ఈ రబీ సీజన్లో ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో 3,604రైతుల ద్వారా 12 సెంటర్లలో 1,78వేల క్వింటల్ల వరి ధాన్యం సేకరించి పూర్తిస్థాయిలో చెల్లింపులు కూడా చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని గౌరవనీయులైన ఎమ్మెల్యే సతీష్ కుమార్ గారి సహకారంతో పూర్తి చేయడం జరిగిందని తెలుపుతూ స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు, రైతులకు మరియు కార్యక్రమంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా చైర్మన్ జంగా రమణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## హౌసింగ్ సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలి అంజన్ గౌడ్

కోదాడ, జూన్ 26(వాయిస్ టుడే) జర్నలిస్టులు హౌసింగ్ సొసైటీలలో యూనియన్లకు, రాజాకీయాలకు సంబంధం లేకుండా అక్రిడేషన్ కలిగి ఉన్న ప్రతి విలేకరి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యత్వం తీసుకోవచ్చని జర్నలిస్ట్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు.సోమవారం కోదాడ పట్టణ మార్కెట్ గెస్ట్ హౌస్ కార్యాలయంలో కోదాడ నిర్వహించిన జర్నలిస్టుల కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత మొట్ట మొదటిగా రాష్ట్రంలో ఏర్పాడిన నూతన హౌసింగ్ సోసైటీ కోదాడ జర్నలిస్టులదే అని చెప్పారు.సొసైటీ లో పార్టీలకు, యూనియన్లకు అతీతంగా అక్రిడేషన్ కలిగి ఉన్న వర్కింగ్ జరలిస్టులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవచ్చని తెలిపారు. జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమం శ్రేయస్సు కోసం సొసైటీ ఏర్పాటు చేసామన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు పడిశాల రఘు ,కార్యదర్శి శ్రీనివాస రావు, సీనియర్ జర్నలిస్టు హరికిషన్ రావు, డైరెక్టర్లు పల్లా రామకృష్ణ, మల్లికార్జున్, పూర్ణచందర్, కుడుముల సైదులు, షేక్ నజీర్,లక్ష్మణ్, రమేష్ ,శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, గోపాలకృష్ణ వెంకన్న,లింగయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ ఒకే విడతలోవెంటనే అమలు చేయాలి


### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లిసైదులు



కోదాడ/మోతే : జూన్ 26(వాయిస్ టుడే) బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన రూ. లక్ష రుణమాఫీని ఒకే విడత లో వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు .బిఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం నేటికీ రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు పెరిగి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కాకపోవడంతో రైతాంగానికి కొత్తగా రుణాలు బ్యాంకులు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 2018లో రైతులకు రూ. లక్ష వరకు రుణమాఫీ చేస్తున్నట్టు ప్రకటించిందన్నారు. ఈ రుణమాఫీని 4 వార్షిక విడతల్లో మాఫీ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు. 2014 ఏప్రిల్ ఒకటి నుండి 2018 డిసెంబర్ 11 మధ్య రుణం పొందిన వారికి రూ.21,557 కోట్లు మాఫీ చేస్తున్నట్టు ప్రకటించారన్నారు. మొదటి విడత 25 వేల లోపు రుణం5.83 లక్షల మంది రైతులకు1,198 కోట్లు ఇచ్చి ఒకే విడత రుణమాఫీ చేయడంతో పాటు మిగిలిన రుణం నాలుగో విడతలు మాఫీ చేయబోతున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. 50 వేల లోపు రుణాలు ప్రభుత్వ నిధులు జమ చేసిందని 2018 –19 నుండి 2023– 24 వరకు బడ్జెట్ లో గాని రివైజ్డ్ చేసిన బడ్జెట్ తో సహా రూ.16,261 ఓట్లు కేటాయించిందన్నారు. ప్రభుత్వం చెప్పిన ఐదవ విడత రెండువేల 23 –24 తో ముగిసిపోతుందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఉన్న రైతుల రుణమాఫీ బాకీ కి ఒకే విడత గా ప్రభుత్వం విడుదల చేసి రైతులను రుణముక్తిని చేయాలని కోరారు. ప్రస్తుతం బ్యాంకులో రైతులకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. వారి రుణాలను తిరగరాసి బుక్ అడ్జస్ట్మెంట్ చేస్తున్నారని తెలిపారు. రైతులు వారి అంచనా ప్రకారం 20వేల కోట్ల అధిక వడ్డీలకు ప్రైవేటు రుణాలు తెచ్చి వ్యవసాయలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మాఫీలో మొత్తం 40.66 లక్షల మంది రైతులు రూ.21,557 ఓట్లు బా కి ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించిందన్నారు. ప్రభుత్వం గుర్తించిన మేరకు రైతుల రుణమాఫీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వ్యవసాయం కోసం నగలు తాకట్టు పెట్టిన వారికి కూడా లక్ష లోపు మాఫీ చేస్తామని ప్రభుత్వం జీవోలో పేర్కొందని దాన్ని అమలు చేయాలని కోరారు. వానాకాలం పంట సాగు చేస్తున్న వారికి రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే గారు! మా రోడ్డుకు మోక్షం ఎప్పుడు? డంపింగ్ యార్డ్ కు దారేలేదు ! మా మోర ఆలకించండి!!

కోదాడ/నడిగూడెం ,జూన్ 26(వాయిస్ టుడే న్యూస్). మండలంలోని రామాపురంలో 190 సర్వే నంబర్లో నిర్మించిన డంపింగ్ యార్డ్ కు వెళ్లే దారి, మోకాళ్ళ లోతు గుంతలు పడి, ఇరువైపులా విపరీతంగా కంపచెట్లు పెరిగి గ్రామపంచాయతీ తడి పొడి చేత్తతో వెళ్లే ట్రాక్టర్, పోయేందుకు వీలు లేక ఈకే పేట మీదుగా వెళ్లి డంపింగ్ యార్డ్ లో చెత్తని వేయాల్సింది వస్తుందని, వ్యవసాయ భూములు ఉన్న రైతులు, మోటార్ల వద్దకు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లేవారు, వెళ్లేందుకు వీలు లేక నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, ఆదుకోవాలని రైతులు రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.





## మూసాపేట్ డివిజన్‌లో మరో వార్డ్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

కూకట్ పల్లిబీ జూన్ 26(వాయిస్ టుడే) కూకట్‌పల్లి సర్కిల్ పరిధి మూసాపేట డివిజన్ పరిధిలోని మోతి నగర్ వార్డులో పరిపాలన కార్యాలయాన్ని మోతి నగర్ లో ఏర్పాటు చేయడం వల్ల మూసాపేట్ మారుతీ నగర్, ముస్కిపేట్, జనతా నగర్, వడ్డెర బస్తీ, ఇందిరానగర్, అంబేద్కర్ నగర్ జిల్లా బస్తీ, ఈ డబ్ల్యూ ఎస్, భరత్ భరత్ నగర్, యాదవ బస్తీ, బాబు జగ్జీవన్ రామ్ బస్తీ, మహేశ్వరీ నగర్ మరియు శక్తినగర్ లలో నివసించే వాసులందరికీ దూరమై సమస్యతో ఇబ్బంది పడతామని, పలువురు అభిప్రాయపడుతున్నారు. మూసాపేటలోని గ్రామ పరిధిలో ఉన్న నాయకులు, ప్రజలు ఏకాబి ప్రయంగా ముస్కిపేట్ లో అందుబాటు లో ఉన్న వార్డ్ కార్యాలయం నందు ఈ కాలనీ వాసులకు అందుబాటులో ఉండే విధంగా మూసాపేట్ డివిజన్ లో మరొక నూతన పరిపాలన వార్డ్ కార్యాలయం ఏర్పాటు చేసి ఇక్కడి ప్రజలకూ ఇక్కడి నుండే పరిపాలన సౌలౌభ్యం అందుబాటులో ఉండే విధంగా చూడాలనీ గ్రామ పెద్దలు తీర్మానం చేసుకుని వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా మూసాపేట్ డివిజన్ 117 మోతి నగర్, మూసాపేట్ రెండు భాగాలు వేరుగా ఉండటం మూలంగా అక్కడ వార్డ్ కార్యాలయం ఉన్నందున వారి సమస్య లు అక్కడున్న వార్డ్ కార్యాలయంలో తెలుపుతారని, అలాగే మూసాపేట్ ప్రజలకూ కూడా సమస్య లు తెలుపుటకు ఇబ్బంది ఉంటుందని, కనుక గ్రామ పెద్దల నిర్ణయాన్ని ఏకీభవిస్తూ మూసాపేట్ ముస్కిపేట్ లో కూడా మరొక వార్డ్ పరిపాలన వ్యవస్థ ను నిర్మించే విధంగా చూడాలని స్థానిక కార్పొరేటర ఏరియా ప్రజల తరుపున మిమ్మల్ని అభ్యర్థిస్తున్నానంటూ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ మమతకు వినతి పత్రం అందజేశారు.



## బిసి బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

కాచిగూడ :- జూన్ 26బీ(వాయిస్ టూడే) జనాభా ప్రాతిపదికగా పార్లమెంట్ నియోజకవర్గ పునర్విభజన జరిగితే ఉత్తరాది రాష్ట్రాలకే లబ్ది జరుగుతుందని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. అప్పుడు పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యత తగ్గుతుందని తెలిపారు. పునర్విభజన చట్టంలో మార్పులు తీసుకొచ్చి... రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని 20 శాతం సీట్లను పెంచాలని కోరారు. పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల పునర్విభజనపైన కేంద్ర ప్రభుత్వం కుట్ర" అనే అంశంపై కాచిగూడలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన ఈరోజు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆర్ కృష్ణయ్య గారు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిజెపి కర్ణాటకలో ఓడిపోయిన తర్వాత దక్షిణ భారతదేశంలో జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ విభజన జరిగితే తీవ్రంగా దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయనే పునర్విభజన కుట్రకు తెరలేపుతుందని ఆర్. కృష్ణయ్య ఆరోపించారు. కేంద్రం తన వైఖరి మార్చుకొని పునర్విభజన చట్టంలో మార్పులు చేసి, బిసి బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బిసి వ్యతిరేక వైఖరిని మార్చుకోవాలని సూచించారు. 14 కులాలకు 1 లక్ష సబ్సిడీ రుణాలు ఇచ్చి చేతులు దులుపుకుందని... బీసీలలో ఉన్న అన్ని కులాలకు 10 లక్షలు బిసి బంధు గా ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు.




## ముఖంపై శరీరంపై బొల్లిమచ్చలు ఉన్నవారు చింతించాల్సిన అవసరం లేదు

### అడిషనల్ డీసీపీ రాందాస్ తేజవతు

హిమాయత్ నగర్:- జూన్ 26బీ (వాయిస్ టూడే): ముఖంపై శరీరంపై బొల్లిమచ్చలు ఉన్నవారు చింతించాల్సిన అవసరం లేదని అడిషనల్ డీసీపీ రాందాస్ తేజవతు అన్నారు. వరల్డ్ విటిలిగో వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని బార్బీ స్కిన్ కేర్ క్లినిక్ డా ఎం.ఎన్ రావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లిమచ్చలకు తీసుకోవల్సిన జాగ్రత్తలకు సంబంధించి రూపొందించిన బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. ప్రపంచ వ్యాప్తంగా బొల్లిమచ్చలు కలిగిన వ్యక్తులు 5శాతం ఉన్నారన్నారు. వీటివల్ల శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పడుతుంటారని తెలిపారు. ఎటువంటి మొండిపత్యాలు, చెట్ల మందులు తీసుకోకుండా... నొప్పి లేకుండా లేజర్ ట్రీట్‌మెంట్, డైట్ ద్వారా తగ్గించుకోవచ్చని పిలుపునిచ్చారు. బొల్లి మచ్చలు ఉన్న వారు నిరాశ చెందొవద్దని ... అత్యాధునిక టెక్నాలజీ , ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. మహిళలు అందంపై ఎక్కువ మక్కువ చూపుతారని... తమ అందానికి మచ్చలు అడ్డుకాదని గ్రహించాలన్నారు. బార్బీ స్కిన్ కేర్ క్లినిక్ లో అనుభవాజ్ఞులైన వైద్యులు ఉన్నారని... మహిళలు తమ అందాన్ని బార్బీ ద్వారా మెరుగుపరుచుకోవచ్చునన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా తమ క్లినిక్ లో జూన్ 25 నుంచి జులై 2వ తేది వరకు ఉచిత కన్సల్టెంట్స్ లు ఉంటాయని..ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎం.ఎన్ రావు కోరారు.

# ఆరోపణలన్నీ అవాస్తవాలు కలిసి చేస్తేనే అభివృద్ధి



కూకట్ పల్లి, జూన్ 26(వాయిస్ టుడే): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్‌లో వాటర్ ప్లాంట్ సమస్య ఒకటే ఉందని, అభివృద్ధి పరంగా సమస్యలు ఏం లేవా అంటూ పాపిరెడ్డి నగర్ కంటెస్టెంట్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం పాపిరెడ్డినగర్ డివిజన్ పరిధిలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాపిరెడ్డినగర్ బస్తీ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఎంపీ రంజిత్ రెడ్డి ఆశీర్వాదంతో పాపిరెడ్డి నగర్‌లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల విషయంలో ఎప్పటికప్పుడు వినతి పత్రాలు ఇవ్వడం వల్ల స్పందించి అభివృద్ధి కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు స్పందిస్తూ సహకరిస్తున్నారని అన్నారు. ఈ మధ్య కాలనీ అధ్యక్షుడు చంద్రా రెడ్డి పనిగట్టుకుని పాపిరెడ్డి నగర్ సొసైటీ లో ఏలాంటి ఇబ్బందులు లేనట్టు ఒకే ఒకే ఒక్క వాటర్ ప్లాంట్‌ను పట్టుకుని పదేపదే వాటినే ప్రస్తావిస్తూ కాలనీలో వేరే సమస్యలు లేనట్టు దానిని మాత్రమే ఒక వ్యక్తి మీద కక్షగట్టి వాటర్ ప్లాంట్లను మూసివేయడమనేది ఎంతవరకు సమంజమని అన్నారు, అంతే కాకుండా వాటర్ ప్లాంట్లను చేయమనేది చంద్రారెడ్డి మాత్రమే మళ్ళీ మూసివేయమని చెప్పడమనేది అతనే, ఈ విషయాన్ని సదరు వాటర్ ప్లాంట్లకు సంబందంచిన వ్యక్తులే ఇటీవల జరిగిన సమావేశములో చెప్పారు. అంతేకాకుండా ఈ మధ్యకాలంలో జనరల్ బాడీ మీటింగ్ టూ ఇయర్స్ నుండి ఇప్పటివరకు ఒకసారి కూడా పెట్టలేదన్నారు. వాటర్ ప్లాంట్ విషయమై ప్రత్యేకంగా పనికట్టుకుని ఆటోలో ప్రతి ఇంటికి చాటింపు చేస్తూ మీటింగ్ కు రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆ సమావేశానికి బస్తివాసులు వంద మంది కూడా రాలేదన్నారు.బస్తీ వాసులు మాట్లాడుతూ ఒకే వాటర్ ప్లాంట్ విషయమై మేము మాట్లాడామని ప్రజలు తేల్చి చెప్పేశారు. ఇతరత్రా సమస్యల గురించి అయితే మేమందరం వస్తామన్నారు. గతంలో సంపత్ రెడ్డి అనే వ్యక్తి మీద కక్షగట్టి ఒక ఫ్లాట్ విషయంలో వందల మంది ఆడవారిని తీసుకువచ్చి సంపత్ రెడ్డి పైన బస్తీ అధ్యక్షుడు చంద్రారెడ్డి అసత్య ప్రచారం చేశారని, అయినా కూడా అతని విషయములో న్యాయం వున్న కారణంగా అతనికే దక్కిందని తెలిపారు. ఇప్పటికీ సంపత్ రెడ్డి అనే వ్యక్తి ఒక్కడినే దృష్టిలో పెట్టుకుని వాటర్ ప్లాంట్ బంద్ చేయాలని బస్తీలో ఉన్న పలు వాటర్ ప్లాంట్స్ అందర్నీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. రానున్న బస్తీ ఎన్నికలలో ఓడిపోతానని తెలుసుకుని బస్తీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఈ విధంగా వాటర్ ప్లాంట్ల మీద ధ్వజమెత్తుతున్నాడని అన్నారు. ముఖ్యంగా కాలనీలో అనుమతి లేని ప్రైవేట్ స్కూల్స్ వలన కాలనీలలో ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్లన్నీ ట్రాఫిక్ జామ్ తో ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా స్కూల్స్ లో వెంటిలేషన్ కూడా లేదనీ, అర్హులైన టీచర్స్ ను పెట్టకుండా కార్పొరేటుకు తీసిపోకుండా ఫీజులు వసూలు చేస్తున్నా ఇలాంటి ప్రైవేట్ స్కూల్స్ పై సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పాపిరెడ్డి నగర్ లో ప్రజలు 58,59 జీవో కింద ఒక్కో పట్టాదారునికి రిజిస్ట్రేషన్ విషయమై ఒక్కరికి ఒక విధంగా ఇంకొకరికి మరో విధంగా రావడంతో ప్రజలు కట్టలేని పరిస్థితిలో భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. మన కాలనీ వసతులకు అనుకూలంగా సరియగు రుసుము తక్కువగా వచ్చిందో అదే విధంగా అందరికీ వచ్చేలా అందరం కలిసి కట్టుగా పని చేద్దామని అన్నారు. ఈ విషయంలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గరకానీ మరొక దగ్గర కానీ రిక్వెస్ట్ రూపములో కానీ లేదా ధర్నా చేసి బస్తీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యను ఒక కొలిక్కి తీసుకురా వాలని బస్తీ అధ్యక్షుడు చంద్రా రెడ్డికి, శ్రీధర్ రెడ్డి సవాల్ విసిరారు. గతంలో 2015, 2016 లో 5000 మరియు రృ.10000 రూపాయలు చెల్లించారు. అలాగే ఇప్పుడు కూడా 160 గజాల వారికి ప్రతి ఒకరికి రూ.6 లక్షల రూపాయలు లాగానే చెల్లిస్తే బాగుంటుందని, ప్రజలందరినీ దృష్టిలో పెట్టుకుని అన్నారు. ఈ విషయంలో చంద్రారెడ్డికి నీతి, నిజాయితీ ఉంటే ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎప్పుడు, ఎక్కడికి రమ్మన్నా మేమందరం సిద్ధమని అన్నారు. అంతేగాని పాపిరెడ్డి నగర్ లో ఇతర విషయాలలో అలజడి సృష్టించి ప్రజలందరినీ పక్క ద్రోవ పట్టించొద్దని అన్నారు. కాలనీ అభివృద్ధి కోసం పాటుపడాలని వేరే వేరే విషయాలలో తలదూర్చ వద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాయ రాజయ్య, ఈ రెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, బాల నర్సయ్య, డాకురి అక్కి రెడ్డి, బేతెల్లీ ఎల్లారెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్‌కు పటాన్చెరులో అపూర్వ స్వాగతం

### రహదారి వెంట పూల వర్షం కురిపించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు

### బిఆర్ఎస్ తో దేశంలో విప్లవాత్మక మార్పులు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు: మహారాష్ట్ర పర్యటనకు బయలుదేరిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పటాన్చెరులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కెసిఆర్ కాన్వాయ్ పై పూలు చల్లుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇదిలా ఉంటే.. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు.. సీఎం కేసీఆర్ తో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మహారాష్ట్ర పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అబ్ కి బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదంతో ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితి పార్టీగా మార్చారని తెలిపారు. రైతాంగానికి అండగా నిలవాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ దేశవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీని విస్తరిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి పెనుముప్పుగా మారిన ప్రతిపక్ష పార్టీలకు తెలంగాణలో స్థానం లేదని, రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు సైతం దక్కే పరిస్థితులు లేవని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఆదర్శంగా తీర్చిదిద్దడంతోపాటు, రాబోయే ఎన్నికల్లో పటాన్చెరులో భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహ గద్దె నిర్మాణాన్ని కూల్చి వేసిన అదికారులపై చర్యలు తీసుకోవాలి

### కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అద్యక్షులు గొరిగె నరసింహ కురుమ

బోడుప్పల్, జూన్ 26 (వాయిస్ టుడే): జనగాం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ప్రతిష్టించడం కోసం నిర్మించిన గద్దెను కూల్చివేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి కొమురయ్య గారి అమరత్వాన్ని గుర్తించి జయంతి వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతుంటే ఆయన పోరాటాన్ని అవమాన పరిచే విధంగా కురుమ కులస్తులను కించ పరిచే విధంగా వ్యవహరిస్తున్న అధికారులను ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి తక్షణమే అదే ప్రాంతంలో గద్దె నిర్మాణం చేయాలని వచ్చే నెలలో జూలై 4న దొడ్డి కొమురయ్య వర్ధంతి ఉన్నందు వలన విగ్రహా ఏర్పాటుకు సహకరించాలని లేని యెడల పెద్ద ఎత్తున కురుమ కులస్తులు దొడ్డి కొమురయ్య అభిమానులు కురుమ యువత అద్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.



## అంబర్ పేట్ శంకర్ నివాసంలో తురుముఖాన్‌లు మూవీ టీమ్ సందడి

కాచిగూడ: హైదరాబాద్ నేపథ్యంగా డైరెక్టర్ శివ కళ్యాణ్ కామెడీ మరియు సెంటిమెంట్ తో కూడిన తురుముఖాన్ లు అనే సినిమాను తెరకెక్కిస్తున్నారు. దానిలో భాగంగా ఈరోజు అంబర్పేట్ శంకర్ నివాసంలో తురుముఖాన్‌లు సినిమాకు సంబంధించిన పోస్టర్ను అంబర్పేట్ శంకర్ ఆవిష్కరించారు..



## కొనసాగుతున్న ఇంటింటికీ బీజేపీ భరోసా యాత్ర

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి, జూన్26 (వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో గత 26 రోజులుగా ఇంటింటికి బిజెపి భరోసా యాత్రలో నిరంతరాయంగా పాల్గొంటూ దిగ్విజయంగా కొనసాగిస్తున్నారరు. సోమవారం 27'వ రోజు బాలానగర్ డివిజన్ నాయకులతో కలిసి సాయి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి బిజెపి భరోసా యాత్రను సాయినగర్ లోని వీధి వీధిలో ఇంటింటికి పరధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సేవా సుపరి పాలనలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, గడపగడపకు తిరుగుతూ మోడీ కరపత్రాన్ని స్థానిక ప్రజలకు అందజేశారు. బూత్ నంబర్ 62 లో ఇంటిఇంటికి బిజెపి భరోసా యాత్రను ముందుకు కొనసాగించారు. సాయి నగర్ లో పెన్షన్ లు రావట్లేదని, రేషన్ కార్డులు ఇవ్వడంలేదని తెలియజేశారు. మీ సమస్యను నేను పరిష్కరిస్తానంటూ వద్దేపల్లి రాజేశ్వరరావు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరసనపల్లి సూర్యారావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సిరెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి సురేందర్ రెడ్డి , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్తూరు రమేష్, బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మధు, డివిజన్ ప్రధాన కార్యదర్శులు ఏ.లక్ష్మణ్ , డి.వెంకట శేనారెడ్డి , మహిళా మోర్చా అధ్యక్షురాలు శివరంజని, ఓబీసీ మోర్చ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎడ్ల అనిల్ కుమార్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు కోట్ల నాయక్, బీజేవైఎం నాయకులు పద్మారావు, సీనియర్ నాయకులు అశోక్, ఇంద్రసేనారెడ్డి, బీజేవైఎం సమంత్ గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం మరియు అంగన్వాడి పై కన్ను..




జూబ్లీహిల్స్ జూన్ 26( వాయిస్ టుడే) సోమాజిగూడ డివిజన్లోని సంజయ్ గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంబంధించిన భూమిని కొంతమంది అధికారుల పాటు జిహెచ్ఎంసి వాళ్లు తోడుబలంతో అక్రమంగా మోటివేషన్ చేయడం జరిగింది. ఎలాంటి స్ట్రక్చర్ లేకుండా ఇంటి నెంబర్ కేటాయించడం జరిగింది. సంజయ్ గాంధీనగర్ ఒక లేఅవుట్ ను 1975లో చేయడం జరిగింది. స్థలాన్ని పార్క్ గా కేటాయించడం జరిగింది. అధికారుల ప్రోత్బలంతోనే కొంతమంది ఈ ల్యాండ్ ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు.మేము గత 45 సంవత్సరాల నుండి ఈ భూమిని కాపాడుతూ వస్తున్నాము. ఈ కమిటీ హాల్ 1987లో పి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ నగదుతో ఈ యొక్క నిర్మాణం చేయించడం జరిగింది.ప్రశ్నించినందుకు అధికారులు కొంతమంది అక్రమంగా కేసులు బనాయించి ఇబ్బందులు గురి చేస్తున్నారు.. ఈ భూమి యొక్క కేసు న్యాయస్థానంలో ఉన్న తర్వాత కూడా మా పై అక్రమంగా కేసులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నిన్న మాపై కేసు పెట్టిన సందర్భంగా మేము ఆదివారం రోజున సిఐ గారిని శ్రీనివాస్ గారిని కలవడం జరిగింది. మా దగ్గర ఉన్నటువంటి అన్ని ఆధారాలు జతపరిచి వారికి ఇవ్వడం జరిగింది తదుపరి విచారణ చేసి ఎమ్మార్వో గారి వీళ్ళందరూ కూడా పంపించి తదుపరి న్యాయం చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. మేము కూడా ఈ అక్రమ దారులపై తిరిగి ఫిర్యాదు వేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గొంటి శ్రీనివాస్ యాదవ్ సలహాదారుడు కుమార్ యాదవ్ , ఉపాధ్యక్షుడు బి లక్ష్మణ్, మరియు ఇతర సభ్యులు పాల్గొనడం జరిగింది.

# అభిమాన నేతకు అశ్రునివాళి

**జర్నలిస్టు ఉద్యమ నేత అంబటి ఆంజనేయులు నివాళులర్పించిన ప్రముఖులు**

**అధిక సంఖ్యలో తరలివచ్చిన ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే నాయకులు , కార్యకర్తలు**

**వివిధ రంగాల ప్రముఖ నివాళులు**



విజయవాడ: జర్నలిస్టు ఉద్యమ నేత అంబటి ఆంజనేయులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ అభిమాన నేతను కడసారి దర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర గౌరవ సలహాదారు అంబటి ఆంజనేయులుతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయ పార్టీలు నేతలు, జర్నలిస్టు సంఘాల నాయకులు నివాలులర్పించారు. సోమవారం దుర్గాపురంలోని అంబటి ఆంజనేయులు నివాసానాకి నేతలు వచ్చి అబంటి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులుర్పించి సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం వరకు ఇంటి దగ్గరే బంధువులు, సన్నిహితుల సందర్శన అర్థం భౌతికకాయాన్ని ఉంచారు. అనంతరం గాంధీ నగర్ లో విజయవాడ ప్రెస్ క్లబ్‌కు భౌతికకాయాన్ని తీసుకువచ్చారు. జర్నలిస్టు యూనియన్ నాయకులు, జర్నలిస్టులు, నగర ప్రముఖులు ,రాజకీయ నాయకులు సందర్శించి అభిమాన నేతకు అశ్రునివాళులర్పించారు. జర్నలిస్టుల అశ్రు నయనాలతో అంబటి ఆంజనేయులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు. కృష్ణలంకలోని స్వర్గపురిలో అంబటి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

నివాలులర్పించిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమాశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సీహెచ్.బాబూరావు, వై.వెంకటేశ్వరరావు, దోనేపూడి కాశీనాథ్, సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు. విశాలాంధ్ర ఎగ్జిక్యూటీవ్ ఎడిటర్ కూన అజయ్‌బాబు, న్యూస్ ఎడిటర్ మోదుమూడి మురళీకృష్ణ ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి డి.సోమసుందర్, కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్‌కుమార్, కె.సత్యనారాయణ, వై.నరేంద్రరెడ్డి, ఐజేయు సభ్యులు ఎస్‌కే.బాబు, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు విరహత్ అలి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఏపీయూడబ్ల్యూజే విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్షులు చావా రవి, ప్రధాన కార్యదర్శి కొండా రాజేశ్వరరావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకట్రావ్, ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు చెవుల కృష్ణాంజనేయులు జాతీయ మీడియా సలహాదారులు దేవులపల్లి అమర్, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ విజయ కుమార్‌రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ కస్తూరి, అధికార భాషా సంఘం చైర్మన్ పి.విజయబాబు, సీఆర్ మీడియా అకాడమి కార్యదర్శి తిలక్, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫిషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, కార్యదర్శి వై.వి.రమణ సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, ప్రధాన కార్యదర్శి రమణరెడ్డి తదితరులు ఉన్నారు.

**విలువలతో కూడిన సేవలు అందించారు**

**– సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

అంబటి ఆంజనేయులు మృతికి సీపీఐ జాతీయకార్యదర్శి కె.నారాయణ సోమవారం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. సుదీర్ఘకాలం చివరి శ్వాస వరకు జర్నలిస్టుగా విలువలతో కూడిన సేవలు అందించారని కొనియాడారు. జర్నలిజాన్ని జర్నలిజానికే పరిమితం కాకుండా సమాజానికి అర్థవంతమైన సేవలం అందించారని పేర్కొన్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టకుండా నిజ జీవితానికి అంకితమైన అంబటికి హృదయపూర్వక సంతాపం ప్రకటించారు. వారి కుటుంబసభ్యులు సానుభూతి




## గోదాం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

హుజూర్‌నగర్ జూన్ 26 (వాయిస్ టుడే): మండలంలోని వేపల సింగారం గ్రామంలో 38 లక్షల రూపాయల వ్యయంతో 500 వందల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణ పనులను ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి పిఏసిఎస్ చైర్మన్ ఊరే రాధాకృష్ణ గారితో కలిసి హుజూర్నగర్ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వం లోని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుపక్షపతి ప్రభుత్వంగా పనిచేస్తుందన్నారు రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు 24 గంటలు కరెంటు రైతుబంధు రైతు బీమా వ్యవసాయ ట్రాక్టర్ల పై పన్ను రద్దు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుంది అని తెలియజేశారు హుజూర్నగర్ నియోజకవర్గంలో శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతాంగానికి క్రాప్ లోన్స్ తోపాటు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేయించారని అన్నారు వేపల సింగారం గ్రామంలో ఎమ్మెల్యే శానంపూడి సహకారంతో నిర్మిస్తున్న గోదాం నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు భవిష్యత్తులో సహకార సంఘం చేపట్టే అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గారి తోడ్పాటు తప్పక ఉంటుందని జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ సారెడ్డి సీతారాం రెడ్డి సీఈవో చికూరి లింగయ్య తదితరులు ఉన్నారు

## డిపిఆర్ఓను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్

**అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయండి**



రాజన్న సిరిసిల్ల, జూన్ 26 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ వ్యాప్తంగా వివిధ పత్రికల్లో, ఛానెళ్ళల్లో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని (టిడబ్ల్యూజేఎఫ్) వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొప్పుల ప్రసాద్ కోరారు. సోమవారం జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి మామిండ్ల దశరథమును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వినతిపత్ర ఇవ్వడం జరిగింది. 3వ విడత అక్రిడేషన్ జారీ ప్రక్రియలో జాప్యం జరగడం వల్ల అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు అందకుండా ఉండే అవకాశం ఉందని, అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కవ్వాలా సురేందర్, సుంకరి నరేందర్, తోట శేఖర్, వాసం వెంకటస్వామి, నడిగట్ల బిక్షపతి, ఎండి షరీఫ్, ఎండి యూసుఫ్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి కేసీఆర్ మన రాష్ట్రంలోనే కాక మహారాష్ట్రలో కూడా దిగ్విజయంగా బీఆర్ఎస్ ను ముందుకు నడిపిస్తున్నారు

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్**

పటాన్ చెరు(వాయిస్ టుడే): ముఖ్యమంత్రి కెసిఆర్ మహారాష్ట్రలో జరుగబోయే సభకు భారీ ఖాన్వాయ్ లతో వెళుతున్న సందర్భంగా ఇస్నాపూర్ లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలతో భారీగా పార్టీ జెండాలతో ఘన స్వాగతం పలికారు. దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ నీలం మధు ముదిరాజ్ కు చేయి ఊపుతూ సాదరంగా ముందుకు సాగారు. రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా కీలక నేతగా మారనున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు ఇతర రాష్ట్రాల నాయకులు సైతం అందరి చూపు బీఆర్ఎస్ వైపే ఉందని తెలిపారు. మూడోసారి ముఖ్యమంత్రి అవ్వడమే కాకుండా దేశంలో పెను సంచలనాలు తీసుకొస్తారని తెలిపారు జాతీయ పార్టీగా అతి త్వరగా ఎదిగి దేశ ప్రజలకు మంచి భవిష్యత్తు ఇస్తుందని తెలిపారు ప్రజలు కూడా వారి సంక్షేమం చూసే నాయకుడిని వదులుకోబోరని ఆయన తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ ప్రజలు ఆయన వెంట ఉండి బీఆర్ఎస్ ను అఖండ విజయంతో గెలిపిస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం

**అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వేడుకలు**




జూబ్లీహిల్స్. జూన్ 26 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర మాదకద్రవ్య నిరోధక విభాగం మరియు, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత విభాగం అధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జూన్ 26న “మిషన్ పరివర్తన” పేరుతో ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ IPS, గౌరవ ప్రత్యేక అథితులుగా హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్, తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, HFAC డైరెక్టర్ సి.వి. ఆనంద్ IPS, హోమ్ మినిస్టర్ మహమ్మద్ అలీ, ప్రముఖ సినీ నటి కృతి శెట్టి, కాలేజీ విద్యార్థులు, మహిళలు, పిల్లలు, వికలాంగులు & సీనియర్ సిటిజన్ల విభాగం ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి శ్రీమతి భారతి హోల్లికేరి IAS, గౌరవ అతిథులుగా వికలాంగులు, సీనియర్ సిటిజన్లు మరియు లింగమార్పిడి వ్యక్తుల సాధికారత విభాగం డైరెక్టర్, వికలాంగుల శాఖ రాష్ట్ర కమిషనర్ శ్రీమతి బి.శైలజ, టాలీవుడ్ ప్లేబ్యాక్ సింగర్ మరియు పాప్ ఆర్టిస్ట్ శ్రీ రాహుల్ సిప్లిగంజ్ హాజరైనారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ హోమ్ మినిస్టర్ మహమ్మద్ అలీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాలు పూర్తిగా లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని, మాదక ద్రవ్యాలు సేవించే వారిని గుర్తించి వారిపై పోలీసులకు తెలియపరచాలని, అదేవిధంగా వారితో స్నేహాలు చేయకుండా ఉండాలని విద్యార్థులను కోరారు.



## రామంచ పాల కేంద్రం అధ్యక్షుడిగా వంటకాల సంపత్ రెడ్డి ఎన్నిక

చిగురుమామిడి( వాయిస్ టుడే): కరీంనగర్ డేయరీ రామంచ గ్రామ నూతన అధ్యక్షునిగా వంటకాల సంపత్ రెడ్డి ఆదివారం ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా మానేటి మల్లారెడ్డి, కూతురు మల్లారెడ్డి,ఇరవేణి రాజు, మానేటి మురళీధర్ రెడ్డి,పైసా ఎల్లయ్య,చిగురుల రవి,దాసరి రవి,చేరుకు నవీన్,తాళ్లపల్లి సంతోష్ కుమార్ తదితరులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పాల ఉత్పత్తిదారులకు,డైరెక్టర్లకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా చైర్మన్ రాజేశ్వరరావు సహకారంతో నిరంతరం పనిచేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ అప్పల మల్లయ్య, పాల ఉత్పత్తిదారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

**వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసిన కె ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి**

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూన్ 26, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ఆరేపల్లి గ్రామంలో సోమవారం మనకోసం కే ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ యువతకు ద్విచక్ర వాహనాలు కలిగి ఉన్నవారికి అందరికీ ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్లను మనకోసం కెఆర్ఆర్ వ్యవస్థాపకులు కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ను ధరించే ప్రయత్నం చేయాలని అరికట్టాలంటే హెల్మెట్ ధరించాలి. గతం నుండి ఇప్పటివరకు చూస్తే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలను కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డ విషయం తెలిసింది కాబట్టి అలాంటివి దుబ్బాక మండల పరిధిలోని గ్రామాల్లోనూ ఎక్కడ కూడా పునరావృత్తం జరగకుండా చూడాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు హెల్మెట్లు ధరించండి ప్రాణాలను కాపాడుకోండి అని సూచించారు. ఆరేపల్లి గ్రామానికి ఇంకా సేవ చేస్తానని ఎల్లప్పుడు మీ వెంటనే ఉంటామని ఏ సహాయం కావాలన్నా నా నెంబర్ కి ఫోన్ చేయాలని గ్రామ ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ సంతోష, కృష్ణంరాజు ,ఎంపీటీసీ రామిరెడ్డి రగోతంపల్లి సర్పంచి దేవి రెడ్డి ,పోతారం సర్పంచ్ ,జనార్దన్ రెడ్డి మూర్తి కర్ణాకర్ రెడ్డి, అనిల్ మోహన్ రెడ్డి శేఖర్, స్వామి ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర




భువనగిరి,జూన్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి) :– జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మాదక ద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణానికి మిషన్ పరివర్తన అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు మాట్లాడుతూ.. యువత మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా వుండాలని, మాదక ద్రవ్యాల వలన జీవితాలు అంధకారమవుతాయని, వాటి దుష్ప్రభావాల వలన పట్ట కేంద్రాల నుండి గ్రామీణ కేంద్రాల వరకు మాదక ద్రవ్యాల వినియోగం, వ్యసనాల పట్ల నేటి సమాజం, జరుగుతున్న సంఘటనల గురించి తెలియచేస్తూ విద్యార్థులకు అవగాహన కలిగించారు. మాదక ద్రవ్యాలు వినియోగించినా, విక్రయించినా శిక్షార్హమని అన్నారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ మాట్లాడుతూ .. గంజాయి వంటి మత్తు పదార్థాలను పండించడం, వాటిని అక్రమంగా రవాణ చేయడం తప్పని తెలుపుతూ మత్తు పదార్థాలకు బానిసలైన వారు దొంగతనాలు, అత్యాచారాలు, హత్యలు చేయడానికి కూడా ఆస్కారం వుందని, అంతే కాకుండా చదువుల్లో వెనుకబడడం, కుటుంబంలో కలహాలు, సమాజంలో వీరికి, వీరి కుటుంబానికి గౌరవం లేకుండా పోవడం జరుగుతుందని, ఎవరు కూడా ఇలాంటి వ్యసనాల జోలికి పోవద్దని అన్నారు.జిల్లా ఇన్చార్జీ మహిళా శిశు సంక్షేమ అధికారి జి.అన్నపూర్ణ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాలకు వ్యతిరేకంగా ప్రతి సంవత్సరం జూన్ 26 న అంతర్జాతీయ దినోత్సవంగా నిర్వహించడం జరుగుతున్నదని, మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని అంతర్జాతీయ సమాజాన్ని సాధించాలనే లక్ష్యంతో అందరి సహకారం బలోపేతం చేయాలనే సంకల్పానికి ఐక్యరాజ్య సమితి ఈరోజున పాటిస్తున్నదని తెలియచేస్తూ మాదక ద్రవ్యాల నిరోధంపై ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు.ఎం.పి.పి. నరాల నిర్మల, జడ్.పి.టి.సి. బీరు మల్లయ్య మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాల బారినపడకుండా ముందుకెళ్లాలని సూచించారు. జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ యశోద మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల బారినపడిన వారికి జిల్లా ఆసుపత్రిలో కౌన్సిలింగ్ ఇస్తూ వారి ప్రవర్తనలో మార్పు రావడానికి ఎళ్లవేళలా అందుబాటులో వుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ శశికళ, సీనియర్ అసిస్టెంట్ సోమేశ్, నరేశ్, పోషణ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.